www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -91 సోమవారం 30 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## తెలంగాణను ఏటీఎంగా
# మార్చుకున్న ఢిల్లీ కాంగ్రెస్

### నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఆఫీసు ప్రారంభం:అమిత్‌షా

- రాష్ట్రంలో బీజేపీ సర్కారు వస్తేనే అవినీతి అంతం
- ప్రధాని మోదీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు
- పసుపు బోర్డును నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేశారు
- భవిష్యత్తులో ప్రపంచమంతా పసుపు ఎగుమతి
- నక్సలైట్లు ఆయుధాలు వీడేదాకా చర్చలుండవు
- పోలీసులను చంపినప్పుడు ఎవరూ మాట్లాడలేదేం?
- తెలంగాణను నక్సలైట్ల అడ్డాగా మార్చొద్దు: అమిత్‌షా
- నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఆఫీసు ప్రారంభం
- డీఎస్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర హోంమంత్రి
- షాను కలిసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం
- ఢిల్లీలో అత్యవసర పని ఉందంటూ వెళ్లిపోయిన షా

నిజామాబాద్,
**జూన్ 29 ప్రజావినికిడి,**
తెలంగాణలో బీఆర్ఎస్ పాలన పోయిందిగానీ.. అవినీతి మాత్రం పోలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ అవినీతిని సహించకుండా ఆ పార్టీని గద్దె దింపితే.. ఆ స్థానంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా అవినీతి పాలననే కొనసాగిస్తోందని ఆరోపించారు. మిగతాది 2లో...



## 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భద్రాద్రి గిరిజనంపై ప్రధాని ప్రశంసలు



2లో.

# విద్యావ్యవస్థ అస్తవ్యస్తం...



### ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ: జగన్

**ఈసెట్ కౌన్సెలింగ్‌లో తీవ్ర జాప్యం అంటూ ప్రభుత్వంపై విరుచుకుపడిన జగన్**
**ఫలితాలొచ్చి 45 రోజులైనా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదని విమర్శ**
**"అమాత్యా మేలుకో, పప్పూ నిద్ర వదులు" అంటూ ఘాటు వ్యాఖ్యలు**

**అమరావతి జూన్ 29 ప్రజావినికిడి,**రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, అందుకు ఏపీ ఈసెట్ అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న తీవ్ర జాప్యమే నిదర్శనమని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫలితాలు వెలువడి నెలన్నర రోజులు గడుస్తున్నా ఇంతవరకు కౌన్సెలింగ్ ప్రారంభించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ఠ అని విమర్శించారు. మిగతాది 2లో...

# మెడికోలకు స్టైపెండ్ 15% పెంపు

రాష్ట్రంలో ప్రభు త్వ హాస్పిటల్లలో పనిచేస్తున్న జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. మెడికోలకు భారీ గా స్టైపెండ్ పెంచింది. ఒకేసారి 15శాతం పెంచు తూ ఆదివారం నాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

హైదరాబాద్: **జూన్ 29 ప్రజావినికిడి,**
మెడికల్, డెంటల్ విద్యార్థులతో పాటు, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాన్ని సైతం ప్రభు త్వం పెంచింది. ఈ పెంపుతో ఇంటర్న్‌లకు నెలకు రూ.29,792, పిజి డాక్టర్లకు ప్రథమ సంవత్సరంలో రూ.67,032, ద్వితీయ సంవత్సరంలో రూ.70,757, ఫైనల్ ఇయర్‌లో రూ.74,782 చొప్పున స్టైపెండ్ అందనుంది. సూపర్ స్పెషాలిటీ స్టూడెంట్లకు ప్రథమ సంవత్సరంలో రూ.1,06, 461, రెండో ఏడాదిలో రూ.1,11,785, మూడో ఏడాదిలో రూ.1,17,103 చొప్పున స్టైపెండ్ అందనుంది. మిగతాది 2లో...



## పనితీరు బాగోకపోతే
# చర్యలు తప్పవు..!

### నెల రోజుల పాటు ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యేలు, ఎంపీలకు చంద్రబాబు ఆదేశం

- ప్రభుత్వ వార్షికోత్సవం సందర్భంగా 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం
- మనం చేసిన మంచి పనులను వివరిస్తూనే, వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు
- ప్రతి ఎమ్మెల్యే పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా..
- బాగోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక
- తప్పులు పునరావృతం కావొద్దని,
- 2029 గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచన
- రాజకీయ ముసుగులో ఉన్న
- ఆర్థిక ఉగ్రవాదులతో ప్రమాదమని తీవ్ర విమర్శలు





ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో ప్రతిపక్ష వైసీపీ పన్నుతున్న కుట్రలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా, నెల రోజుల పాటు ప్రజల్లో విస్తృతంగా పర్యటించాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు.

## పూరీ రథయాత్రలో
# అపశ్రుతి...

### తొక్కిసలాటలో ముగ్గురి మృతి

**గుండిచా ఆలయం వద్ద జరిగిన దుర్ఘటనలో ముగ్గురు భక్తుల మృతి**
**మృతుల్లో ఇద్దరు మహిళలు, మృతులంతా ఖుర్దా జిల్లా వాసులు**





**పూరీ జూన్ 29 ప్రజావినికిడి,** ఒడిశాలోని పూరీలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రలో తీవ్ర అపశ్రుతి చోటుచేసుకుంది. గుండిచా ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో యాత్రలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరోవైపు రథయాత్ర ఆలస్యం కావడంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ దుమారం చెలరేగింది. మిగతాది 2లో...

# పనితీరు బాగోకపోతే చర్యలు తప్పవు..!

**అమరావతి జూన్ 29 ప్రజావినికిడి,**



గతంలో తాము చేసిన తప్పులు పునరావృతం కాకూడదని చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. నిజం గడప దాటేలోగా... అబద్దం ఊరంతా చుట్టి వస్తుంది... అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. "2014లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశాం. కానీ, వాటిని ప్రజల్లోకి సరిగా తీసుకెళ్లలేకపోయాం, రాజకీయం మరిచిపోయాం. చాపకింద నీరులా టీడీపీపై అబద్ధాలను ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు. వివేకానందరెడ్డి హత్యే దీనికి పెద్ద ఉదాహరణ. గుండెపోటు అని మొదట ప్రచారం చేసి, ఆ తర్వాత నాటకాలు ఆడి ప్రజల సానుభూతి పొందారు. కోడికత్తి డ్రామా, ఎన్నికల ముందు గులకరాయి డ్రామా వంటివి వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనం. ఇలాంటి దుష్ప్రచారాలను తేలిగ్గా తీసుకోవద్దు. మనం చేస్తున్న మంచిని ఎంత బలంగా వివరిస్తామో, వారి కుట్రలను కూడా అదే స్థాయిలో ప్రజలకు వివరించాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం ప్రాముఖ్యతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "పనిచేయడం ఒక ఎత్తయితే, జనానికి అందుబాటులో ఉండటం మరో ఎత్తు. ప్రజల్లోకి వెళ్లడానికి ఎలాంటి నామోషీ వద్దు. చేసిన పనులతో పాటు, చేయలేని పనులకు గల కారణాలను కూడా వివరించాలి. ప్రజలకు ఎంత దగ్గరగా ఉంటే, వారు అంతగా ఆదరిస్తారు. లేదంటే నిర్మొహమాటంగా టాటా చెప్పేస్తారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన పనితీరు ఉండాలి" అని సూచించారు.

ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును తాను నిరంతరం గమనిస్తున్నానని, వివిధ మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నానని చంద్రబాబు వెల్లడించారు. "ప్రతి ఎమ్మెల్యేతో త్వరలోనే నేను స్వయంగా సమావేశమవుతాను. ఇప్పటికే నలుగురితో మాట్లాడాను. వారు చెప్పేది ఓపిగ్గా వింటాను. వారిలో ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకోవడానికి సమయం ఇస్తాను. మారితే సంతోషం, లేదంటే నిర్ణయం తీసుకోవడానికి వెనుకాడను. వారసులైనా సరే, కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు ఉంటుంది. పని చేయకుండా పదవులు ఆశిస్తే కుదరదు, వారికో నమస్కారం పెట్టేస్తా" అని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.పాలనలో ఏమైనా లోటుపాట్లు, పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని ముందుకు సాగుదామని చంద్రబాబు అన్నారు. "ప్రజలు మెచ్చాలి, కార్యకర్తలు ఆమోదించాలి. అదే మన లక్ష్యం. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దు. డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవాలనుకోవడం బాధాకరం. గత ఎన్నికల్లో ప్రత్యర్థులు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసినా 11 సీట్లకే పరిమితమయ్యారు. డబ్బు అన్నివేళలా పనిచేయదు. మనం ఆదర్శవంతమైన రాజకీయాలు చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.

సుస్థిర ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చంద్రబాబు అన్నారు. "2004, 2019లో టీడీపీ ఓడిపోవడం వల్ల రాష్ట్రం తిరోగమనం పట్టింది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు నమ్మకంతో ముందుకొస్తున్నారు. ఏడాదిలోనే రూ.9.34 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని తెలిపారు. పోలవరం, అమరావతి పనులు వేగవంతం చేశామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని వివరించారు.

సంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ తమ ప్రభుత్వం ముందుందని చంద్రబాబు పేర్కొన్నారు. "64 లక్షల మందికి పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డీఎస్సీ నోటిఫికేషన్, అన్నా క్యాంటీన్లు వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. విధానాలు ఎంత బాగున్నా, వాటి అమలులో లోపాలుంటే ప్రయోజనం ఉండదు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో బాధ్యతగా పనిచేయాలి. 2029లో గెలుపే నా ప్రణాళిక. అందుకోసం కష్టపడి పనిచేయడం కాదు, స్మార్ట్‌గా పనిచేయాలి" అని చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగు వేసుకున్న ఆర్థిక ఉగ్రవాదులు, రౌడీలతో రాష్ట్రానికి ప్రమాదమని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

# తెలంగాణను ఏటీఎంగా మార్చుకున్న ఢిల్లీ కాంగ్రెస్

(మొదటి పేజి తరువాయి)

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, ధరణి వంటి వాటిని కుటుంబ ఏటీఎంగా మార్చుకున్నారని, పదేళ్లపాటు అన్ని రంగాల్లో దోపిడీకి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఢిల్లీ కాంగ్రెస్.. తెలంగాణను తమ ఏటీఎంగా మార్చుకుందన్నారు. రాష్ట్రంలో అవినీతి అంతం కావాలంటే బీజేపీ సర్కారు రావాలన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించారు. ఆ తర్వాత బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన డి.శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించిన కిసాన్ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసిన అర్వింద్ పసుపు బోర్డు కోసం హామీ ఇచ్చారని, ఆ హామీని ప్రధాని మోదీ నెరవేర్చారని అన్నారు. మోదీ ఏదైనా చెప్పారంటే చేసి చూపిస్తారని తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుతో.. నిజామాబాద్ రైతుల 40 ఏళ్ల పోరాటం ఫలించిందని, వారి కల నెరవేరిందని పేర్కొన్నారు. ఇకపై ఇక్కడి రైతులు పండించే పసుపు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి అవుతుందన్నారు. ఇందుకోసం మార్కెటింగ్, ఎక్స్‌పోర్ట్ వ్యవస్థలను ఏర్పాటు చేసి పసుపును ఎగుమతి చేస్తామన్నారు. ఇప్పటికే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, వియత్నాంతోపాటు ఇతర దేశాలకూ పసుపు ఎగుమతి అవుతోందని తెలిపారు. భారత్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ ద్వారా యూరప్ దేశాలకు ఎక్కువగా ఈ ఎగుమతి కొనసాగుతోందని ఆయన వెల్లడించారు.

పసుపు పంటకు ఇందూరు రాజధాని లాంటిదని అమిత్‌షా అన్నారు. 2030వ సంవత్సరం వరకు బిలియన్ డాలర్ల విలువైన పసుపును ఎగుమతి చేయాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఈ బోర్డు ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులపై శిక్షణ ఇస్తామని, ఇక్కడి పసుపు పంటకు జియో ట్యాగింగ్ కూడా చేస్తున్నామని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా మోదీ సర్కారు పనిచేస్తోందని, దాంతోపాటు పరిశ్రమలను తీసుకొచ్చేందుకూ కృషి చేస్తోందన్నారు. రైతు ల కోసం రూ.లక్ష కోట్ల వరకు ఖర్చు చేస్తున్నామని ఆయన వివరించారు.

నక్సలైట్లు తక్షణమే హింసను వీడి లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్‌షా పిలుపునిచ్చారు. ఆదివాసీలు, ఇతర వర్గాలపై నక్సల్స్ హత్యాకాండకు పాల్పడుతున్నారని, ఆయుధాలు వదిలేసేంత వరకూ వారితో చర్చలు ఉండబోవని స్పష్టం చేశారు. లొంగిపోతే పునరావాసం కల్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 10 వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని వెల్లడించారు. 2026 మార్చిలోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని ప్రకటించారు. నక్సలైట్లకు మద్దతుగా మాట్లాడేవారు బా ధిత కుటుంబాల పరిస్థితిని తెలుసుకోవాలని హితవు పలికారు. గిరిజన బిడ్డలను, పోలీసులను చంపినప్పుడు వారి తరఫున ఎవరూ మాట్లాడలేదని, కానీ.. ఇప్పుడు చర్చల కోసం చాలా మంది పిలుపునిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రే వంత్‌రెడ్డి తెలంగాణను నక్సలై ట్ల అడ్డాగా మార్చవద్దని సూచించారు. 'ఆపరేషన్ సిందూర్' తో పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పామని అమిత్‌షా తెలిపారు. అయితే పాకిస్థాన్ మాట.. రాహుల్‌గాంధీ నోట వినిపిస్తోందని విమర్శించారు.

తెలంగాణలో బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని అమిత్‌షా అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఉంటేనే.. అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఆదివాసీలు, మహిళలు, దళితులు, ఈబీసీలు, రైతుల అభివృద్ధే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగా ఉందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాగా, రైతును రారాజును చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ప్రభుత్వం పని చేస్తోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. పసుపు బోర్డు సాధించుకున్న ఇందూరు రైతులను హీరోలుగా అభివర్ణించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఇందూరు రైతుల పోరాట ఫలితంగానే పసుపు బోర్డు ఏర్పాటయిందన్నారు. రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్‌రెడ్డి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేశ్ కులాచారి తదితరులు పాల్గొన్నారు

# నేడు క్వాంటం వ్యాలీపై వర్క్ షాప్

(మొదటి పేజి తరువాయి)

ఆయా కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై చర్చించారు. దేశంలోనే తొలిసారిగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సహకారంతో ఈ పార్కును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని సీఎం వివరించారు.

సీఎం చంద్రబాబు ఇచ్చిన విందుకు హాజరైన ప్రముఖుల్లో టీసీఎస్ ప్రెసిడెంట్ అండ్ గ్లోబల్ హెడ్ వి. రాజన్న, మైక్రోసాఫ్ట్ ఇండియా ఎండీ రాజీవ్ కుమార్, ఏటీ అండ్ టీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సిద్ధు, వార్నర్ బ్రదర్స్ ఇండియా ఇన్నోవేషన్ సెంటర్ హెడ్ మనీష్ వర్మ, భారత్ బయోటెక్ వ్యవస్థాపకురాలు సుచిత్రా కె. ఎల్లా, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జె.బి.వి. రెడ్డి, రెడ్డీ ల్యాబ్స్ ఫణి మిత్ర, అస్ట్రా జెన్గా ఎండీ ప్రవీణ్ రావు, ఐబీఎం ఇండియా వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్, కేంద్ర శాస్త్రసాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి అభయ్ కరాండికర్, కేంద్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ అజయ్ కుమార్ సూద్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో పాటు అమెజాన్, హెచ్‌సీఎల్, ఎల్ అండ్ టీ, ఐఐటీ మద్రాస్, తిరుపతి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి సంస్థల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ డిన్నర్ కు హాజరైన వారంతా సోమవారం విజయవాడలో జరగనున్న నేషనల్ క్వాంటం వర్క్ షాపులో పాల్గొననున్నారు.

# 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భద్రాద్రి గిరిజనంపై ప్రధాని ప్రశంసలు



ఖమ్మం **జూన్ 29 ప్రజావినికిడి,**: ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా గిరిజన మహిళలు శ్రమ గురించి ప్రస్తావించడంతో వారి ఘనత జాతీయ స్థాయిలో మార్మోగినట్లయింది. భద్రాచలం పట్టణంలో శ్రీరామ జాయిం ట్ లయబిలిటీ గ్రూపు, శ్రీలక్ష్మీగణపతి జాయింట్ లయబిలిటీ గ్రూ ప్, దమ్మక్క జాయింట్ లయబిలిటీ గ్రూప్‌లు తయారుచేసే మిల్లెట్ బిస్కెట్ల ఘనత గురించి మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించారు. మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. "నా ప్రియమైన దేశప్రజలారా..మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మంత్రం భారతదేశానికి కొత్త భవిష్యత్తును సృష్టించడానికి సిద్ధంగా ఉంది.. మన తల్లులు, సోదరీమణులు, అమ్మాయిలు నేడు తమకే కాకుండా మొత్తం సమాజానికి కొత్త దిశను సృష్టిస్తున్నారు%ొ%తెలంగాణలోని భద్రాచలం మహిళల విజయం గురించి తెలుసుకుంటే మీరు కూడా సంతోషిస్తారు. ఈ మహిళలు పొలాల్లో కూలీలుగా పనిచేసేవారు. వారు తమ జీవనోపాధి కోసం రోజంతా కష్టపడి పనిచేసేవారు. నేడు ఆ మహిళలు చిరుధాన్యాలు నుండి మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్నారు. ఈ బిస్కెట్లు హైదరాబాద్ నుండి లండన్ దాకా 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరుతో వెళు తున్నాయి. భద్రాచలం మహిళలు స్వయం సహాయక బృందంతో అనుసంధానమై శిక్షణ పొందారు. మిత్రులారా! ఈ మహిళలు మరో ప్రశంసనీయమైన పని చేశారు. వారు గిరి శానిటరీ ప్యాడ్లు తయారు చేయడం ప్రారంభించారు. కేవలం మూడు నెలల్లో వారు 40,000 ప్యాడ్‌లను తయారు చేసి పాఠశాలలు, సమీపంలోని కార్యాలయాలకు పంపిణీ చేశారు. అది కూడా చాలా సరసమైన ధరకు' అంటూ భద్రాద్రి మహిళల ఘనతను ప్రశంసిస్తూ ఆయా మహిళలకు అభినందనలు తెలిపారు.భద్రాద్రి గిరిజన మహిళలు మిల్లెట్ బిస్కెట్లనే కాకుండా సూక్ష్మ, చిన్న =తరహా పరిశ్రమల ద్వారా తయారుచేసే వివిధ రకాల సబ్బులు షాంపూలు, కరక్కాయ పౌడర్ తేనె, న్యూట్రిమిక్స్ ఉత్పత్తులు గిరిజనులకు సంబంధించిన ప్రొడక్ట్స్ కూడా తయారు చేస్తున్నారు. వీటిని బహుళ ప్రాచుర్యంలోకి తేవడానికి ఈ ఏడాది మార్చిలో న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో, హైదరాబాద్‌లోని గవర్నర్ రాజ్‌భవన్‌లో కూడా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇండియా సాంస్కృతిక వైవిధ్యం సౌత్ ఆఫ్ ఇండియా నేపథ్యంలో భాగంగా మినిస్టర్ ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ మోటా సహకారంతో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఆదివాసి గిరిజన మహిళల వివిధ రకాల ఉత్పత్తులు వాటి వలన కలుగు ప్రయోజనాలు,ఇతర రాష్ట్రాల ప్రతినిధులకు , ప్రజలకు తెలియజేసి ప్రాచుర్యంలోకి తేవడం కోసం ఐటిడిఏ భద్రాచలం నుండి మూడు ఎంఎస్ఎంఈ యూనిట్లకు సంబంధించిన సిబ్బందిని వారు తయారుచేస్తున్న ఉత్పత్తులతో పాటు ఢిల్లీకి పంపించారు. శ్రీరామ జాయింట్ లియాబిలిటీ గ్రూప్‌నకు చెందిన మిల్లెట్ బిస్కెట్ తయారీ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, మంగవేణి, సమ్మక్కలను ఈ సందర్భంగా ప్రధాని అభినందించారు.

# విద్యావ్యవస్థ అస్తవ్యస్తం...

(మొదటి పేజి తరువాయి)

ఈసెట్ ఫలితాలు గత నెల మే 15వ తేదీన వెలువడినా, నేటికీ అడ్మిషన్ల ప్రక్రియపై ఎలాంటి షెడ్యూల్ విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎంత దారుణంగా అస్తవ్యస్తంగా మారిందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని ఆయన అన్నారు. రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానుండగా, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన "అమాత్యా మేలుకో.. పప్పు నిద్ర వదులు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ఈ ఏడాది ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 34 వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షకు హాజరుకాగా, వారిలో 31,922 మంది అర్హత సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంతమంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని జగన్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసి, అడ్మిషన్ల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# పూరీ రథయాత్రలో అపశ్రుతి..




(మొదటి పేజి తరువాయి)

జగన్నాథ ఆలయం నుంచి ప్రారంభమైన రథయాత్రలో భాగంగా జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి విగ్రహాలతో కూడిన మూడు పవిత్ర రథాలు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని గుండిచా ఆలయానికి చేరుకున్నాయి. ఈరోజు తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో రథాలు గుండిచా ఆలయం వద్దకు రాగానే, స్వామివార్ల దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. రథాలు సమీపించే కొద్దీ ఒక్కసారిగా జనసందోహం పెరిగిపోయింది. ఈ క్రమంలో కొందరు భక్తులు కిందపడిపోవడంతో తొక్కిసలాట జరిగింది.

ఈ దుర్ఘటనలో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను ప్రభాతి దాస్, బసంతి సాహు, ప్రేమకాంత్ మహంతిగా గుర్తించారు. వీరంతా పూరీ రథయాత్ర కోసం ఖుర్దా జిల్లా నుంచి వచ్చినట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటన జరిగిన ప్రదేశంలో గుంపును నియంత్రించడానికి పోలీసులు సరైన ఏర్పాట్లు చేయలేదని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.

ఇక, రథయాత్ర ఆలస్యం కావడంపై రాజకీయ వివాదం రాజుకుంది. బీజేడీ అధినేత, మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఈ పరిస్థితిని దారుణమైన గందరగోళంగా అభివర్ణించారు. "మనం చేయగలిగింది ప్రార్థించడం మాత్రమే. ఈ ఏడాది ఈ దివ్యమైన ఉత్సవానికి నీలినీడలు అలుముకునేలా చేసిన ఈ గందరగోళానికి బాధ్యులైన వారందరినీ మహాప్రభు జగన్నాథుడు క్షమించాలి" అని ఆయన అన్నారు.నవీన్ పట్నాయక్ వ్యాఖ్యలపై ఒడిశా న్యాయశాఖ మంత్రి పృథివిరాజ్ హరిచందన్ పరోక్షంగా స్పందించారు. బీజేడీ అనవసరంగా రాజకీయ ప్రకటనలు చేస్తోందని విమర్శించారు. "గతంలో బీజేడీ ప్రభుత్వం తప్పులు చేసి జగన్నాథుడిని అవమానించింది. 1977 నుంచి రథాలు ఎప్పుడూ రెండో రోజే గుండిచా ఆలయానికి చేరుకునేవి" అని ఆయన తెలిపారు.సంప్రదాయం ప్రకారం జగన్నాథ, బలభద్ర, సుభద్రల విగ్రహాలతో కూడిన రథాలను గుండిచా ఆలయానికి తీసుకువస్తారు. అక్కడ దేవతలు వారం రోజుల పాటు బస చేసి, ఆ తర్వాత తిరిగి జగన్నాథ ఆలయానికి చేరుకుంటారు. అయితే, ఈసారి యాత్ర ఆలస్యం కావడం, తొక్కిసలాట జరగడం తీవ్ర ఆందోళనకు దారితీసింది.

# మెడికోలకు స్టైపెండ్ 15% పెంపు

(మొదటి పేజి తరువాయి)

అలాగే, సీనియర్ రెసిడెంట్లకు డాక్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.92,575 నుంచి రూ.1,06,461 పెంచుతున్నట్టు ప్రభుత్వం జిఒ లో పేర్కొంది. మెడికోలకు పెరిగిన స్టైఫండ్‌తో దక్షి ణ భారతదేశంలోనే అత్యధిక స్టైఫండ్స్ చెల్లిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది.

రాష్ట్రంలో మెడికోలకు పెంచిన స్టైపెండ్‌ను ఇకపై ప్రతి నెలా 10వ తేదీన చెల్లించాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంవత్సరానికి సరిపడా స్టైఫండ్స్ చెల్లించేందుకు అవసరమైన బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పెండింగ్ స్టైఫండ్ బకాయిలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. సోమవారం జూడాల ఖాతాల్లో స్టైఫండ్ డబ్బులు జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సీనియర్ రెసిడెంట్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, ఇతర సిబ్బంది ఉద్యోగ కాలాన్ని మరో ఏడాది పాటు పెంచుతూ ఆర్థిక శాఖ జిఒ విడుదల చేసింది. దీంతో వీరికి రెగ్యులర్ వేతనాలు చెల్లించేందుకు మార్గం సుగమం అయింది.ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో టీచింగ్ ఫాకల్టీ సమస్యకు చెక్ పెడుతూ పలు చర్యలను ప్రభుత్వం తీసుకుంది.ఇప్పటికే 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నోటిఫికేషన్ విడుదల చేయగా, సుమారు మరో 714 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ పోస్టులను సైతం త్వరలోనే భర్తీ చేయనున్నారు. అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, అడిషనల్ డిఎంఇ వంటి పోస్టులను నేరుగా రిక్రూట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో, ప్రమోషన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తున్నది. ఇందుకోసం ప్రభుత్వం ప్యానెల్ ఇయర్ రిలాగ్జేషన్ సైతం ఇచ్చినట్టు మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులు తెలిపారు.అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న సుమారు 231 మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 308 మందికి, ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలతో అన్ని మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత, డిపార్ట్‌మెంట్ హెచ్ఒడిల సమస్య తీరనున్నది. అర్హత కలిగిన 44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా ప్రభుత్వం ప్రమోషన్లు ఇచ్చింది. ఈ ప్రమోషన్లతో రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్స్, టీచింగ్ హాస్పిటళ్లకు రెగ్యులర్ సూపరింటెండెంట్లు రానున్నారు.రాష్ట్రంలో జూనియర్ డాక్టర్లు తమ సమ్మెను విరమించారు. ప్రభుత్వంతో వారు జరిపిన చర్చలు సఫలం అయిన నేపథ్యంలో సోమవారం నుంచి తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నామని జూడాలు ప్రకటించారు. తమ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని లేదంటే జూన్ 30 నుంచి ధర్నాకు దిగుతామని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి ఇటీవల సమ్మె నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ జూడాలను ఆదివారం చర్చలకు ఆహ్వానించారు. చర్చలకు ముందే ప్రభుత్వం మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. అలాగే కాలేజీల్లో, అనుబంధ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు పెంచుతామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వంతో తమ చర్చలు సఫలం అయ్యాయని జూడాలు పేర్కొన్నారు. మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో జూడాలు మంత్రి దామోదర రాజనరసింహకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
సోమవారం 30 జూన్ 2025

# రహదారిపై భారీ అక్రమ సెల్లార్ నిర్మాణం..

**ఫిర్యాదులు చేసిన పట్టించుకోని కాప్రాసర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు..**

**రాజకీయ నాయకుల అండదండలంటూ తప్పించుకునే వైనం..**

**రహదారిపై కమర్షియల్ నిర్మాణం కోసమే సెల్లార్ తవ్వకాలు..**





**ప్రజావినికిడి,(నాచారం):** కాప్రా సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నాచారం డివిజన్ నందు రాజకీయ నాయకుల అండదండలతో ఓ భారీ అక్రమ సెల్లార్ నిర్మాణం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. హెచ్ఎంటి నగర్ కమాన్ ఎదురుగా రహదారిపై భారీ సెల్లార్ తో కూడిన కమర్షియల్ అక్రమ నిర్మాణం జరుగుతుంటే కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ముందుగానే అధికారులు అక్రమ నిర్మాణదారులతో అంతర్గత ఒప్పందాలు చేసుకోవడంతో ఈ భారీ అక్రమ నిర్మాణం దాదాపు 500 గజాల పైనే ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి నాచారం రహదారి 200 ఫీట్ల రోడ్డు విస్తరణ ఉంది దానిని పక్కకు పెట్టి అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు చైన్ మెన్ సహకరించడంతో సెట్ బ్యాక్ లేకుండా రహదారిపైనే నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ భారీ అక్రమ నిర్మాణం వెనక రాజకీయ నాయకుల హస్తం ఉందని అధికారులు రాజకీయ నాయకుల పేరు చెప్పి మామూళ్ళు తీసుకొని పబ్బం గడుపుతున్నారని ఈ అక్రమ నిర్మాణంపై ఎల్బీనగర్ జోనల్ సిపి శ్రీనివాస్ హస్తము ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఏది ఏమైనా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికోడుతూ నాచారం రహదారిపై ఓ భారీ అక్రమ నిర్మాణం జరగడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. అసలే వచ్చేది వర్షాకాలం దానికి తోడు అక్రమ సెల్లార్ దానితో ఏం చేయని పరిస్థితి అని అధికారులు ఫిర్యాదులు చేసిన అసలు పట్టించుకోవడంలేదని అధికారులు అవినీతి చేయడానికి టౌన్ ప్లానింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారా.? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.వెంటనే ఈ అక్రమ సెల్లార్ నిర్మాణమును అడ్డుకోవాలని సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ప్రతిపక్ష నాయకులు హెచ్చరిస్తున్నారు.

## బొందిల కులాన్ని జాతీయ ఓబీసీలో చేర్చాలి..



**ప్రజావినికిడి (అంబర్ పేట్):** బొందిల కులాన్ని జాతీయ ఓబిసి కులంలో చేర్చాలని మహేందర్ సింగ్ అన్నారు.రాజ్ పుత్ సమాజం ఆధ్వర్యంలో ఆషాఢ మాసం పురస్కరించుకొని వన భోజన మహోత్సవ కార్యక్రమాన్ని అంబర్పేట్ మహారాణ ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో గోపాల్ సింగ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్ పుత్ సమాజ సభ్యులు నరేందర్ సింగ్,జీవన్ సింగ్ హాజరయ్యారు. వనభోజన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్షత్రియ రాజ్ పుత్ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మెన్ నరేందర్ సింగ్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ అలోక్ కుమార్ సింగ్, రాజ్ పుత్ సభ మాజీ అధ్యక్షులు ప్రేమ్ సింగ్, అధ్యక్షులు జైవీర్ సింగ్,బొందిలి సంఘం అధ్యక్షులు మహీందర్ సింగ్, రవీందర్ సింగ్, అనూప్ కుమార్ సింగ్ అడ్వకేట్ విచ్చేశారు.మహారాణ ప్రతాప్ ట్రస్ట్ బోర్డ్ ట్రస్టిస్ సభ్యులు సుక్ రాజ్ సింగ్, కుందన్ సింగ్ రఘునందన్ సింగ్, రాజేష్ సింగ్,రంజిత్ సింగ్,గజేందర్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేందర్ సింగ్ మాట్లాడుతూ బొందిల కులాన్ని జాతీయ స్థాయి ఓబీసీ లో చేర్చాలని కోరారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం ఈ వన భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.క్షత్రియ కులస్తుల పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## జగన్నాత రథ యాత్రలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి జయదీపిక ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్రలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 20,14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, బొబ్బ శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జయదీపిక ఎస్టేట్ వాసులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మతల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ...



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ లో కుమ్మరి సంఘం వారు ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మతల్లి బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారు మాట్లాడుతూ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ కోల్తుర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు హనుమంత్ రెడ్డి, ముత్యం రెడ్డి,పిట్ల కృష్ణ,మధుసూదన్, ఆకుల మధు,వీరేష్, రాజు,రమేష్, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీశైలం,రాజు,రవి, కృష్ణ,కుమ్మరి సంఘం సభ్యులు,స్థానిక నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులతో పరిశీలించిన కోలన్ హన్మంత్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి పరిధిలోని మల్లికార్జున నగర్ లో మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని కాలనీ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకరాగా ఆదివారం మల్లికార్జున్ నగర్ కాలనీకి వెళ్ళి అక్కడ నెలకొన్న సమస్యలను కాలనీ వాసులతో పరిశీలించి సదురు అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరగా డ్రైనేజీ మరియు సీసీ రోడ్స్ మంజూరు చేయలని తెలిపారు.మౌలిక వసతులు కల్పన లక్ష్యంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని.. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్,ముత్యం రెడ్డి,సిద్దనోల్ల సంజీవ రెడ్డి,శివ కుమార్ మరియు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరు...

**రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య... ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా తృతీయ మహాసభ...**






**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే రాష్ట్రవ్యాపిత ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ఆదివారం వనపర్తిలోని రెడ్డి భవన్ లో టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది.ఈ మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,జర్నలిస్టులకుఅండగా నిలిచి సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు.రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసంపాటుపడుతున్నయూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ మాత్రమే అని అన్నారు.అన్ని జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలపడుతుందని,ఈ నేపథ్యంలో అవగాహన లోపంతో ఫెడరేషన్ పై కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.గత ప్రభుత్వానికి ఒక యూనియన్ వంతపాడితే..ప్రస్తుత ప్రభుత్వానికి మరో యూనియన్ వంత పాడుతుందని ఎద్దేవా చేశారు.జిల్లాల్లో టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ బలోపేతానికి చేస్తున్న జిల్లా నాయకులను మామిడి సోమయ్య ఈ సందర్భంగా అభినందించారు.ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ 20 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ,జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు చేపట్టలేదని, జర్నలిస్టులకు అనేకసౌకర్యాలు కల్పిస్తామనిఅధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టులకు మొండి చేయి చూపిందని అన్నారు.కనీసానికి వర్కింగ్ జర్నలిస్టులకు కొత్తగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకోసారి స్టిక్కర్ల పేరుతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జర్నలిస్టుల సంక్షేమంపై ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు.సీనియర్ జర్నలిస్టు అంబటి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, జోగులాంబ-గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.జిల్లా నూతన కమిటీ ఎన్నిక తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వనపర్తి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.అధ్యక్షుడుగా అంబటి స్వామి, ఉపాధ్యక్షులుగా శివన్న యాదవ్, కుమారస్వామి నాయుడు,డేగ శేఖర్, జే.పర్వతాలు,బండి రాజు,కార్యదర్శిగా రామకృష్ణారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శేఖర్, చెన్నయ్య,బాలరాజు, నాగభూషణం, కోశాధికారిగా పవన్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, శివశంకర్,ముజీబ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరితో పాటుగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఉస్సేన్, నిరంజన్,నేషనల్ కౌన్సిల్ సభ్యుడిగా సహదేవ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికను ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ప్రకటించారు.

# జిహెచ్ఎంసి పార్క్ ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం..






**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి బృందావన్ కాలనీ(గోదావరి హోమ్స్ జీడిమెట్ల)లో 91 లక్షల రూ.ల వ్యయంతో నూతనంగా శాంక్షన్ అయి నిర్మించిన మూడు పార్క్ లలో భాగంగా,బృందావన్ కాలనీ లో జిహెచ్ఎంసి పార్క్ మరియు ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ.వివేకానంద తో కలిసి జిహెచ్ఎంసి పార్క్ మరియు ఓపెన్ జిమ్నిప్రారంభించిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి.ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి,కాలనీ అధ్యక్షులు రవి గౌడ్,బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,వెంకటేశ్వర రావు,సిద్ధిరాములు, ప్రభాకర్ రెడ్డి,సుధాకర్ గౌడ్, సంజీవ్రెడ్డి,అరవింద్,రమణ కుమార్రాజు, జోగారావు, వంశీ,రాజేష్, రమేష్, శ్రీనివాస్, విశ్వనాధం, వీరారెడ్డి, శ్రీదేవి,నార్లకంటిప్రతాప్, జిలాని, రూత్విక్,రాజశేఖర్, సురేంద్ర, రాజేష్, సత్తి,హరికృష్ణ, ఫిరోజ్,రవీందర్రెడ్డి, మహేష్, శ్రీకాంత్, కార్తీక్,మురళి, సుబ్బయ్య,సతీష్ ప్రవీణ్, వినీష్,చంద్ర ,రాజుసందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,కూన మహేష్గౌడ్, మానస్, పాపయ్య,దీపిక, శ్రీకాంత్,వర్మ,మహేష్ ,శ్రవణ్,ఈశ్వర్,శ్యామ్,శివ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆత్మీయ సమ్మేళనం..





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
సిపిఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యుల సానుభూతిపరుల ఆత్మీయ సమ్మేళనం ప్రగతి నగర్ లోని మల్టీపర్పస్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ నాయకులు ఎస్ వీరయ్య అలాగే ప్రగతి నగర్ మాజీ సర్పంచ్ దయాకర్ రెడ్డి,ప్రగతి నగర్ మొట్టమొదటి సర్పంచ్ ఆర్ శ్రీరాములు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి సిపిఎం బాచుపల్లి మండల కార్యదర్శి బి వెంకట రామయ్య అధ్యక్షత వహించారు. సమ్మేళనాన్ని ఉద్దేశించి సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు.1975 సంవత్సరం జూన్ 25వ తేదీన దేశంలో ఎమర్జెన్సీని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ నాయకత్వాన ప్రకటించి ప్రజాస్వామ్యాన్ని కూని చేసిందన్నారు.మానవ హక్కుల్ని హరించి ప్రతిపక్ష నాయకులను నిర్బంధించి జైళ్లలో పెట్టి అణచి వేసిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అప్రకటిత అత్యవసర పరిస్థితులను అమలు చేస్తుందన్నారు.మోడీ మతోన్మాద కార్పొరేట్ అనుకూల విధానాలను అమలుపరుస్తూ భారతదేశ కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే విధంగా అనేక చట్టాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. కావున దేశ ప్రజానీకం ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పార్టీ శ్రేణులకు భారతదేశాన్ని రక్షించుకునే బాధ్యత మనపై ఉందని తెలియజేశారు. వినూత్నమైన పద్ధతుల్లో ప్రజలకు అనేక రూపాల్లో సేవా కార్యక్రమాలు రూపొందించుకొని ప్రజలకు చేరువ కావాలని,అదే విధంగా స్థానిక సమస్యను గుర్తించి పోరాటాలు నిర్వహించి ప్రజలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీ అవసరం దేశానికి ఎంతైనా ఉందని గుర్తు చేశారు.డి.దయాకర్ రెడ్డి,ఆర్ శ్రీరాములు మాట్లాడుతూ సిపిఎం పార్టీ శ్రేణులు ఒక టీం గా పనిచేసే ప్రగతినగర్ నిర్మాణాన్ని దేశంలోనే అత్యున్నతమైన పంచాయితీగా అభివృద్ధి చేసామన్నారు.నిత్యం ప్రజలతో సంబంధాలు పెట్టుకుని వారి సమస్యల పట్ల అవగాహనతో పరిష్కారం దిశగా పనిచేశామన్నారు. పీపుల్స్ ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి1600 మంది అనాధ పిల్లలకు నాలుగవ తరగతి నుండి పదవ తరగతివరకు ఉచితంగా,వసతివిద్యనుఅందిస్తున్నామన్నారు. కొంతమంది ఉత్సాహవంతులైన పిల్లలను పై చదువులు కూడా ఉచితంగా చదివిస్తున్నామని చెప్పారు.పీపుల్స్ హాస్పిటల్ ప్రగతి నగర్ లో ఏర్పాటు చేసి అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇంకా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు.ప్రగతినగర్ లోని పార్టీ శ్రేణుల అలాగే ప్రజానీకం యొక్క మద్దతు సహకారం ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.శ్రీ సిహెచ్ కృష్ణారావు సుందరయ్య భవన్ కేంద్రంగా నిర్వహించే సేవా కార్యక్రమాల సమన్వయ బాధ్యులు మాట్లాడి వందన సమర్పణ చేశారు.అదేవిధంగా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న అనేకమంది వారి యొక్క సూచనలు అభిప్రాయాలు చేశారు. భవిష్యత్తులో ప్రగతినగర్ అభివృద్ధికి అందరం కంకణబద్ధులం కావాలని సమైక్యంగా చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు ఆర్ సంతోష్ బాచుపల్లి మండల కమిటీ నాయకులు ఎం చంద్రశేఖర్ బాల వెంకటేశ్వరరావు కృష్ణయ్య సూర్య ప్రకాష్ మరియు ప్రగతి నగర్ అభివృద్ధిలో భాగస్వాములైన మల్లయ్య చారి, శంకర్రావు, వెంకటరాజ%శీ% మల్లేష్ నరేష్ ప్రవీణ్ మాధవి బాలాపీరు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**ప్రజావినికిడి,(మొయినాబాద్): జూన్ 29:** మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామంలో 2004-05 ఎస్ ఎస్ సి విద్యార్థుల్లో 20 సంవత్సరాల తర్వాత కలిసి వారివారి ఆనందాలను పంచుకున్నారు. ఆదివారం రోజు మండలం లోని ఓ ఫామ్ హౌజ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని.వారి జ్ఞాపకాలను.సంతోషాలను నెమరు వేసుకొని.ఒకరినొకరు సంతోషిస్తూ వారి ఆనందాలకు అవధులు లేవు ఈ కారక్రమాన్ని పూర్వ విద్యార్థులతో ముఖ్యులైన రామకృష్ణ,రమేష్, శ్రీనివాస్,మల్లేశ్ వారి ఆధ్వర్యంలో గత రెండు నెలల నుంచి శ్రమించి వారి వారి అడ్రెస్లను పసిగట్టి ఏకం చేసినందుకు పూర్వ విద్యార్థులు ఎంతో సంతోషించారు. వారికి అభినందనలు తెలిపారు.వారికి విద్యా బుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# రాష్ట్రాన్ని క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతాం..

## రాష్ట్ర క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి..



**ప్రజావినికిడి,(మొయినాబాద్): జూన్ 29,**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్ గా తీర్చి దిద్దాలనే సంకల్పం తో ఉన్నారని రాష్ట్ర క్రీడా యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. షాబాద్ మండల కేంద్రం లోని పి ఆర్ ఆర్ మినీ స్టేడియం లో అభిరామ్ రెడ్డి ఆధ్వర్యం లో జాతీయ జెండా ఆవిష్కరించి.అనంతరం ఏం ఆర్ ట్రస్టు సీజన్ -3 క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య..గ్రంథాలయ సంస్థ రంగా రెడ్డి.. జిల్లా చైర్మన్. ఎలుగంటి మధుసూదన్ రెడ్డి లతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడా పాలసీకి రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం లోని ప్రతి నియోజక వర్గంలో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలని తద్వారా గ్రామీణులకు క్రీడల్లో మెళుకువలు నేర్పిస్తామన్నారు. గ్రామ స్థాయి నుండే యువతలో క్రీడాకారులను వెలికి తీయడమే దీని ఉద్దేశమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి పాలసీ లేదన్నారు. షాబాద్ స్టేడియం ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామన్నారు. క్రీడల్లో రాణించేందుకు పిల్లలను తమ తల్లి తండ్రులు ప్రోత్సహించాలి అన్నారు.క్రీడల్లో రాణిస్తే తమ కుటుంబం తొ పాటు రాష్ట్రానికి గుర్తింపు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్. ముడిమ్యాల్.దూరంగల్.మొయినాబాద్ పి ఏ సీ ఎస్ చైర్మన్లు గోనె ప్రతాప్ రెడ్డి, మందడి చంద్రా రెడ్డి జిల్లా మత్స్య కారుల సంఘం చైర్మన్ మహేందర్,పి సి సి సభ్యులు షాబాద్ దర్శన్.మాజీ ఎంపిటీసీ లు అశోక్,చెన్నయ్య, రాంరెడ్డి,తమ్మలి రవీందర్ మాజీ సర్పంచులు జనార్ధన్ రెడ్డి, నరేందర్, నరసింహారావు, రవీందర్ నాయక్ శ్రీనివాస్ గౌడ్,లింగం, ఏ ఎం సి డైరెక్టర్ సంజీవ రెడ్డి,పిఏసీ ఎస్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి,నాయకులు రాహుల్,కిశోర్ నాయక్,గౌరీశ్వర్,మాణిక్యం, చేవెళ్ల స్వామి, ఖాజా మియా, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాఘవేందర్,అన్వర్, రవీందర్,ప్రశాంత్, మాధవ రెడ్డి, మల్లారెడ్డి, జంగయ్య,నర్సింలు, మల్లేశ్ తదితరులున్నారు.

# కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం







**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ కమిటీ ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ విచ్చేసి ఆర్యవైశ్య నూతన కార్యవర్గ కమిటీ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ,2010 లో జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘానికి 2000 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఇప్పిచ్చానని గుర్తుచేశారు. అనంతరం కల్వ సుజాత మాట్లాడుతూ,ఆర్య వైశ్యులు అందరూ సంఘం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారం అందిస్తూ ఐక్యత చాటాలని కావలసిన మన హక్కులను పొందాలని.అందరికీ స్ఫూర్తిదాయకంగా ఉంటూ ఆర్యవైశ్య సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఆర్యవైశ్య సంఘం లో పురుషతో సమానంగా మహిళలకు సముచిత స్థానం కల్పించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు పూర్తి సహకారం అందిస్తుందని ఏలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సత్వరమే సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి నూతన కార్యవర్గం సహకరించాలని కోరారు.అనంతరం ఆర్యవైశ్య నూతన అధ్యక్షులు వాస శ్రీనివాసులు గుప్తకు కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయించి.గజమాలతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, నాకు ఇచ్చిన ఈ బాధ్యతని బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని కార్యవర్గ కమిటీ సూచనలకు లోబడి విధులు నిర్వర్తిస్తానని.. ఆర్యవైశ్య మహాసభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్,జేకే శేఖర్ యాదవ్, కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస శ్రీనివాసులు గుప్త,కార్యదర్శి దారం ఇంద్రాసేన గుప్త, కోశాధికారి సోమిశెట్టి పవన్ కుమార్ గుప్త, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బి.రమేష్ గుప్త మరియు జగద్గిరిగుట్ట,షాపూర్ నగర్,సూరారం, గాజులరామారం, చింతల్,సుచిత్ర, సుభాష్ నగర్ ఆర్యవైశ్య సంఘాల నాయకులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన

## బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్..

## శ్రీరాములు అందెల..



**ప్రజావినికిడి,(బడంగ్ పేట్):**
మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం రోజు ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి వీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ విశేషాలను దేశ ప్రజలతో పంచుకున్నారు.ప్రపంచ దేశాల్లో యోగా ప్రదర్శనలు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు.అలాగే తెలంగాణ గిరిజన బిడ్డలు స్వయం సహాయక బృందంగా ఏర్పడి చిరుధాన్యాలతో బిస్కెట్లు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని..వీరి విజయం దేశంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మా రెడ్డి,నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, దడిగ శంకర్,గూడెపు ఇంద్రసేన,బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాలా సందీప్,రేసు నరసింహారెడ్డి,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హామ్‌స్టెక్ క్రియేటర్స్ కలెక్ట్ 2025

# సృజనాత్మకతకు హైదరాబాద్ వేదిక






**ప్రజావినికిడి,(హైదరాబాద్):**హామ్‌స్టెక్ కాలేజ్ వార్షిక కార్యక్రమం 'క్రియేటర్స్ కలెక్ట్ 2025' ఆదివారం రోజు హిట్‌ఎక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో వైభవంగా జరిగింది.ఫ్యాషన్ డిజైన్,ఇంటీరియర్ డిజైన్,ఫోటోగ్రఫీ,గ్రాఫిక్ డిజైన్, మేకప్ ఆర్టిస్ట్రీ,కలినరీ ఆర్ట్స్ రంగాల్లో 800 మందికిపైగా విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు.ఈ వేడుకలో నిర్వహించిన ఫ్యాషన్ షోకు నీతా లుల్లా దర్శకత్వం వహించగా, ఫోటోగ్రఫీ ప్రదర్శనకు అవినాష్ గోవరికర్, గ్రాఫిక్ డిజైన్ డిస్‌ప్లేకు కైలాష్ నాయక్ సలహా ఇచ్చారు.సెలబ్రిటీ మెంటర్ల మార్గదర్శనంతో విద్యార్థుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజా నరసింహ, ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. జయంతి రెడ్డి,గౌరంగ్ షా,అర్వింద్ చెంజీ, ప్రవీణ్ పుడి తదితరులు న్యాయనిర్ణేతలుగా పాల్గొన్నారు.5,000 మందికిపైగా సందర్శకులు ఈ సృజనోత్సవాన్ని వీక్షించారు.హామ్‌స్టెక్ సీఈఓ అజితా రెడ్డి మాట్లాడుతూ,"ఇది ప్రతిభకు అవకాశాల వేదిక.పరిశ్రమ,కళల ప్రపంచం ఎదురుచూస్తున్న కొత్త టాలెంట్ ఇక్కడ కనిపించింది" అని పేర్కొన్నారు.
సృజనాత్మకత, నూతన ఆలోచనలు, యువత శ్రమకు అద్దంపట్టిన ఈ వేడుక, హైదరాబాద్ సాంస్కృతిక రంగానికి ఒక కొత్త ఒరవడిని తీసుకొచ్చింది.

# హరీష్ రావుకు ఘన స్వాగతం

**హరీష్ రావుతో పాటు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్..**

**స్వాగతం పలికిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ..**



**ప్రజావినికిడి,(కొత్తూరు):**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబాల్ నాయక్ తండ్రి మూడవత్ గోప్య నాయక్ మృతిచేందిన కారణంగా రాంబాల్ నాయక్ ని పరామర్శించడానికి వస్తున్న సందర్భంగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కు తిమ్మాపూర్ ముఖ్య కూడలి వద్ద ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ, కొండారెడ్డిపల్లి మాజీ శేఖర్ పంతులు, పిఏసిఎస్ చైర్మన్ గొల్లపల్లి అశోక్,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బాల్ రాజ్ మహాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, గూడూరు మాజీ సర్పంచ్ సత్తయ్య, మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అజయ్,జంగిల్ కుమార్,బీ ఆర్ ఎస్ నాయకులు శివచారి,పద్మారావు,దినేష్ సాగర్,సుధీర్, గుట్ట రాజు,కాడాలా శ్రీశైలం,పెంజర్ల జైపాల్,అనిల్ గూడూరు సురేష్,గూడూరు గణేష్,నవాజ్ తదితరులు హరీష్ రావు కు స్వాగతం పలికారు.

## నరేంద్ర మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ..





**ప్రజావినికిడి,(నాగోల్):**ఆదివారం రోజు మన ప్రియమైన ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించే మన్ కి బాత్ కార్యక్రమాన్ని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ నివాసంలో మన్ కి బాత్ ప్రోగ్రామ్ ను బీజేపీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు వారితో పాటు వీక్షించడం జరిగింది.

## గిరిజన నేత రాంబాల్ నాయక్ ను పరామర్శించిన మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎక్లాస్ ఖాన్ పేట పొడగుట్ట తండాకు చెందిన మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి గిరిజన నాయకులు రాంబల్ నాయక్ తండ్రి ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని మాజీమంత్రి హరీష్ రావు,మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మాజీ ఎస్టీ ఎస్సీ కమిషన్ సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రవి యాదవ్,తన గ్రామానికి వచ్చి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ,రాంబాల్ నాయక్ తండ్రిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

**ప్రేరణాత్మకంగా మన్ కీ బాత్ కార్యక్రమం**

**బిజెపి షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ అందే బాబయ్య**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
పట్టణంలోని 9వ వార్డులోనీ బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్ నివాసంలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు నిర్వహించే మన్ కీ బాత్ 123వఎపిసోడ్ ను వీక్షించి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ప్రేరణ పొందారని అందే బాబయ్య అన్నారు.ఈ సందర్భంగా పట్టణంలో కార్యకర్తలతో కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ,దేశంలో జరుగుతున్న పరిణామాలు, పరిశోధనలు,నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మోడీ పేర్కొన్న ఎన్నో అంశాలు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.పహల్గాంలో మరణించిన భారత పౌరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా దేశ పౌరులందరూ యోగా ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, యువత వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలను చేయాలని మోడీ పేర్కొన్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం జరిగే ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు అందరూ క్రమం తప్పకుండా వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోయ కురుమయ్య, మల్చలం రాము, పద్మ కృష్ణయ్య,పసుపుల ప్రశాంత్,కృష్ణ, శేఖర్,బూత్ కమిటీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాలి దెబ్బకు ఎగిరిపడిన బ్యానర్...

**రోడ్డుపై వెళ్తున్న యువకుడికి గాయాలు..**

**ఇష్టానుసారంగా కడుతున్న బ్యానర్లతో వాహనదారులు అవస్థలు.పట్టింపు లేని పూరపాలక సంఘం..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**చిన్నపాటి గాలివానకే రోడ్డు వెంట కట్టిన బ్యానర్ ఎగిరొచ్చి వాహనదారులపై పడటంతో యువకుడికి గాయాలాయ్యాయి. షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో ఆదివారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. సాయంత్రం వేళ ప్రారంభమైన వానతో పాటు చిన్నపాటి గాలి తోడవడంతో రోడ్డు మధ్యలో కట్టిన బ్యానర్ ఒక్కసారిగా అటుగా బైకు పై వస్తున్నా యువకుడిపై పడింది.దీంతో యువకుడు బండి తో సహా కిందపడి గాయాలు పాలయ్యాడు.నిత్యం జన సంచారం ఉండే రోడ్లమీద అది పాతజాతీయ రహదారి మీద ఇలా బ్యానర్లు కట్టడం పలుమార్లు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఇకనైనా పురపాలిక దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మీడియాపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య..

**మహా న్యూస్ ఛానల్ పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి..**

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) మఫీషియల్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ జి. శ్రీనివాస్ పేపర్ శ్రీను..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మీడియా పై దాడులు చేయడం దుర్మార్గమైన చర్య అని..ప్రభుత్వం తక్షణమే స్పందించి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర మఫిషియల్ కమిటీ కన్వీనర్ గుడుపల్లి శ్రీనివాస్ పేపర్ శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మహా న్యూస్ ఛానల్ పై జరిగిన దాడికి నిరసనగా షాద్ నగర్ పట్టణంలోని ముఖ్య కూడలిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ,సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు నిరంతరం పాటుపడుతుంటే వీధి రౌడీల్లా వచ్చి మీడియా ఛానళ్లపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా నిలిచిన జర్నలిస్టులపై దాడులు చేయడం ఒక పిరికిపంద చర్యగా భావిస్తున్నట్లు తెలిపారు.సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టులపై దాడులు చేయడం సరికాదని హెచ్చరించారు. ప్రభుత్వాలకు, రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా వార్తలు వస్తే న్యాయపరంగా లేదా అందుకు కౌంటర్ ఇవ్వాలే తప్ప దాడులు చేయడం సరైన సంస్కృతి కాదని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెక్కల శ్రీశైలం మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం సమాచార సేవ చేస్తున్న మీడియా రంగాలపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై జరిగిన దాడి సంఘటనలు సభ్య సమాజంలో తలదించుకునేలా ఉన్నాయని,పత్రికా స్వేచ్ఛను హరిస్తే వాస్తవాలు వెలుగులోకి ఎలా వస్తాయని, వాస్తవాలను ప్రజలకు తెలియజేసే మీడియాపై దాడులు చేయడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఎలక్ట్రానిక్ మీడియా షాద్ నగర్ డివిజన్ అధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ,ప్రతిపక్ష హెూదాలో ఉన్న నాయకులు ప్రధాన పక్షానికి మంచి సలహాలు సూచనలు ఇచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా పాటుపడాలి కానీ, వార్తా ప్రసార కథనాలను అడ్డంపెట్టుకుని మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసు యంత్రాంగం దాడి చేసిన వారిని పట్టుకుని తీవ్రంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని పేర్కొన్నారు.దాడులు చేసినంత మాత్రాన వాస్తవాలు బయటకు రాకుండా పోవని, నిజాలు నిర్భయంగా బయటకు వస్తాయన్న విషయాలను ప్రతిపక్ష పార్టీల నేతలు గ్రహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్,జిల్లా కార్యదర్శి దన్నారం రమేష్,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఆకుల శ్రీనివాస్,నరసింహా, అల్వాల దర్శన్,విష్ణు,మల్చలం రమేష్,నీరటి శివకుమార్,ఫయాజ్, ఇలియాస్,సమీ, సలీం,సాబీర్,శ్రీకాంత్, కాజా సోయల్,శ్రావణ్ గౌడ్,మహమ్మద్ రియాజ్,కార్తీక్, రమేష్,ఎక్బాల్ పాల్గొన్నారు.

## మీడియా పై దాడి హేయమైన చర్య

**బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రొల్లు రఘు రాములు గౌడ్**



**ప్రజావినికిడి,(కేశంపేట్):** ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్న మీడియా పైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.తప్పును తప్పు అని ఎత్తిచూపిన ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభం అయిన మీడియా పైన దాడిని చీకటి రోజుగా పరిగణిస్తూ తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందే.ప్రస్వామ్యంలో ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే.మా దగ్గర మంద బలముందని ఏది పడితే అది చెయ్యొచ్చనుకుంటే పొరపాటని మరొక్కసారి భారతీయ జనతా పార్టీ కేశంపేట మండల శాఖ తరపున మీడియాపైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

## నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ఇనోల్ గ్రామం వేదికగా..



**ప్రజావినికిడి, (అచ్చంపేట):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రజలతో మాట్లాడారు.ఈ కార్యక్రమం అచ్చంపేట మండలం 161 బూత్ ఇనోల్ గ్రామంలో బీజేపీ మండల నాయకులు వీక్షించడం జరిగింది. కార్యక్రమం అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పత్య నాయక్,మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అఖిల్ రెడ్డి,అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ అనిల్,గ్రామ బిజెపి నాయకులు,మోహన్ రెడ్డి,జైపాల్ నాయక్,తరుణ్ నాయక్,కిషన్ నాయక్,బాల గౌడ్, బాల స్వామి,తిరుపతయ్య , గోపాల్,బాలా కిష్టమ్మ తదితరులు పాల్గొన్నరూ.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా బుక్క వేణుగోపాల్..




**ప్రజావినికిడి,(శంషాబాద్):**ఆదివారంరోజు తెలంగాణ రాష్ట్ర మునూరుకాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన మునురుకాపు రాష్ట్ర కమిటీ ఎన్నికలలో మునురుకాపు రాష్ట్ర అధ్యక్షులుగా పుట్టాం పురుషోత్తం పటేల్, మునురుకాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్ ,రాష్ట్ర కార్యదర్శిగా పెద్ది పెంటయ్య ఎన్నికైనారు.ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి తనకు మద్దతుగా ఓట్లు వేసిన కుల బంధువులకు, సభ్యులకు పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మున్నూరు కాపుల అభివృద్ధి కోసం పాటుపడతానని మీడియా ముఖంగా తెలిపారు.

# అందలం ఎక్కింది మీడియాతోనే ...

# మిమ్మల్ని తొక్కేది మీడియానే..

కేటీఆర్ కు నేతల హెచ్చరిక..

ఫోన్ ట్యాప్ తో దేశాన్ని ప్రమాదంలోకి నెట్టేశావు:అందే బాబయ్య..

మీడియాపై దాడులు సహించం..

టియుడబ్ల్యూజేఎఫ్‌లిఅధ్యక్షులు జే.రాఘవేంద్ర గౌడ్..

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి మీడియా ప్యాట అశోక్..

దాడి చేసిన వారిని వదలవద్దు:బిసి సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను..

చెల్లెలి ఫోన్ కూడా ట్యాప్ చేసిన చరిత్ర మీది:ప్రశాంత ముదిరాజ్..

మహా టీవీ పై దాడికి నిరసనగా పట్టణ కూడలిపై నాయకులు, సంఘాల నాయకులు

ఆందోళనకు హాజరైన బిజెపి బిజెవైఎం బీసీ సేన నాయకులు..







**ప్రజా వినికిడి,(షాద్ నగర్):**
మీడియా సహకారంతోనే అందలం ఎక్కారు. చివరికి మీడియా పైనే దాడులకు దిగుతున్నారు. మిమ్ములను అందరం ఎక్కించింది మీడియానే..చివరికి పాతాళానికి తొక్కేది కూడా మీడియానేనని మరిచిపోవద్దు.. అంటూ బీఆర్ఎస్ నాయకులను వివిధ సంఘాలు,పార్టీల నాయకులు హెచ్చరించారు.షాద్ నగర్ పట్టణంలో మహాటీవీ ఛానల్ పై బిఆర్ఎస్ మూక దాడిని నిరసిస్తూ బిసి నాయకులు పసుపుల ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం పట్టణ కూడలిపై ఆదివారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మీడియా సంఘాల ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు, సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుల తీరు పై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.చెల్లిని ఫోన్ కూడా వదలరా..
ఫోన్ ట్యాపింగ్ ద్వారా అతిపెద్ద నేరానికి పాల్పడిన కేటీఆర్ చివరికి చెల్లెలి ఫోన్ కూడా ట్యాప్ చేయడం అత్యంత దారుణమని బిజెపి రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య ధ్వజమెత్తారు.ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా వ్యక్తిగత ఫోన్లను ట్యాపింగ్ చేసి ప్రైవసీని దెబ్బతీశారని విమర్శించారు.దీనిని వెలుగులోకి తెచ్చినందుకు మహా టీవీ కార్యాలయంపై దాడికి పాల్పడడం, అక్కడున్న వారిని బెదిరింపులకు గురి చేయడం అత్యంత దారుణమైన చర్య అని పేర్కొన్నారు.దీనిపై ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా ఛానళ్లు, పత్రికలు,పాత్రికేయుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇకముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చట్టాన్ని కఠిన తరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి నాయకుల, పాత్రికేయుల స్వేచ్ఛను గౌరవిస్తుందని, నిరంతరం వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

### పాత్రికేయులకు స్వేచ్ఛ కరువైంది.. రాఘవేందర్ గౌడ్..

నిజాలను నిర్భయంగా రాసే పాత్రికేయులకు స్వేచ్ఛ కరువైందని వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు సంగెం రాఘవేందర్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,పదేళ్ల పాలనలో నిజాలు రాసే పాత్రికేయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి అక్రమ కేసులు నమోదు చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.చివరికి ప్రతిపక్షంలో ఉండి కూడా పని కట్టుకొని పాత్రికేయులను లక్ష్యంగా చేసుకొని ఇష్టారాజ్యంగా దాడులకు పాల్పడుతున్నారని ఆయన స్పష్టం చేశారు. రాను రాను పాత్రికేయుల స్వేచ్ఛ ప్రశ్నార్థకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మీడియా ఛానళ్లకు, పాత్రికేయులకు తగిన రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

### దాడి చేసిన వారిని వదలవద్దు.. బిసి సేన జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను

మహా టీవీ పై దాడి చేసిన నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దని బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీను హెచ్చరించారు. ఆందోళనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, మహా టీవీ యాజమాన్యంపై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడం ఒకటేనని అన్నారు.నాయకులు కండకావరంతో కొట్టుకుంటున్నారని ఇలాంటివారిని ఉపేక్షించకూడదని గెలు శ్రీనివాస్ తదితరులపై చట్టరీత్యా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఊరుకునేది లేదు.. ప్రశాంత్ ముదిరాజ్

స్వేచ్ఛాయుతంగా పనిచేసే పత్రిక వ్యవస్థ పై ఇష్టారాజ్యంగా దాడులకు పాల్పడితే సహించేది లేదని బిజెపి యువ నాయకుడు ప్రశాంత్ అన్నారు.ప్రజాస్వామ్య దేశంలో నాయకులు, చట్టాలు, న్యాయస్థానాలకు ఉన్నట్లే సమాన హక్కులు పాత్రికేయ వ్యవస్థకు ఉన్నాయని, దేశానికి నాలుగు మూల స్తంభాలలో పాత్రికేయ వ్యవస్థ కూడా ఉందని ఆయన గుర్తు చేశారు.ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే బీఆర్ఎస్ నాయకులకు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదు అన్నారు.ఇకనైనా దూకుడు తగ్గించకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

### శిక్షించాల్సిందే:ప్యాట అశోక్

మహా టీవీ ఛానల్ కార్యాలయం పై దాడికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులను కఠినంగా శిక్షించాల్సిందేనని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్యాట అశోక్ డిమాండ్ చేశారు.పత్రికా స్వేచ్ఛపై దాడికి దిగితే పరిణామాలు ఎలా ఉంటాయో నాయకులకు తెలిసి రావాలని అన్నారు.ఈ దేశంలో పాత్రికేయ వ్యవస్థ పటిష్టంగా ఉన్నందుకే ప్రభుత్వాలు,అధికార యంత్రాంగం సక్రమంగా పనిచేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. పత్రికా వ్యవస్థ లేకపోతే అవినీతికి అంతే ఉండదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పాత్రికేయులకు నిరంతరం అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, బీసీ సేన నాయకుడు కత్తి చంద్రశేఖర అప్ప, జయ శ్రీకాంత్, చెన్నగల బాల్ రాజ్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ఆకాష్ యాదవ్,చందు, భాగ్యలక్ష్మి, స్రవంతి, బాలు,వెంకటేష్ బీసీ నేత బిజెపి నాయకులు పసుపుల ప్రశాంత్ ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమానికి బిజేపీ నాయకులు బోయకురుమయ్య జమ్ముల నరసింహ, మంగ విజయ్,పద్మ కృష్ణయ్య,మీడియా మిత్రులు సరపు రమేష్,రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, బాలు,మల్చలం రమేష్,టౌన్ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్అప్ప, జయ శ్రీకాంత్, మేకల వెంకటేష్, వెంకటేష్ గౌడ్,బాలరాజ్, శివ,చందు,శ్రీనివాస్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు..

## దాడులు చేసిన వారిని అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలి.

### మీడియా కార్యాలయం పై దాడి సిగ్గుచేటు.

### ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ డిమాండ్.

**ప్రజావినికిడి,(షాద్ నగర్ ):**




మీడియా కార్యాలయం పై దాడి సిగ్గుచేటని,దాడులు చేసిన వారిని అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేస్తున్నారు ఏఐఎస్ఎఫ్.రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్..శనివారం హైదరాబాద్ కేంద్రంగా ఉన్న మహా న్యూస్ కార్యాలయంపై ఘటన ఖండిస్తూ ప్రజా సంఘాలతో కలసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మీడియా ద్వారా మాట్లాడుతూ,,,మీడియా కార్యాలయం పై దాడి అంటే వ్యక్తుల స్వేచ్ఛ పై దాడి చేసినట్లే నని,అలాంటి వారిని ప్రభుత్వం వదిలేపెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని అన్నారు.గత పది ఏళ్ళు తెలంగాణ రాష్ట్రాన్ని ఎలిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ కూడా మీడియా ను వార్తలు రాయకుండా అడ్డుకుని,మళ్ళీ అదే దాడులను చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.కార్యాలయం పై దాడికి పాల్పడిన దుండగులను,అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలాని డిమాండ్ చేశారు.మీడియా కార్యాలయాలపై దాడులు జర్నలిస్టులపై బెదిరింపులు చేయడం చాలా హేయమైన చర్య సిగ్గుచేటు అయిన విషయం ఇది ఇలాంటి వారికి సహకరించే వ్యక్తులను కూడా వదలోద్దని కోరారు.

## గిరిజన నేత రాంబాల్ నాయక్ ను పరామర్శించిన మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని ఎక్లాస్ ఖాన్ పేట పొడగుట్ట తండాకు చెందిన మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి గిరిజన నాయకులు రాంబల్ నాయక్ తండ్రి ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని మాజీమంత్రి హరీష్ రావు,మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మాజీ ఎస్టీ ఎస్సీ కమిషన్ సభ్యులు ఎర్రోళ్ల శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రవి యాదవ్, తన గ్రామానికి వచ్చి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, రాంబాల్ నాయక్ తండ్రిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని తెలిపారు..

## సంగారెడ్డి జిల్లాలో దారుణం

### ఆస్తి కోసం తమ్ముడి స్నేహితుని చంపిన అన్న



**సంగారెడ్డి జూన్ 29 ప్రజావినికిడి,**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండలం ఖాజపూర్ లోభూమికోసం అన్నదమ్ముల మధ్య గొడవ.. వ్యక్తి మృతి భూమికోసం అన్నదమ్ములు గొడవపడిన సంఘటన సిర్గాపూర్ మండలం ఖాజపూర్ లో ఆదివారం చోటుచేసుకుంది. హనుమాన్లు వర్గీయులు తమ్ముడు రమేష్ అతని స్నేహితుడు జైపాల్ పై గొడ్డలితో దాడి చేశారు. జైపాల్ (35) అక్కడికక్కడే మృతిచెందగా గాయపడిన రమేష్ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జూనియర్ డాక్టర్లు సమ్మె విరమణ

**జూన్ 29 ప్రజావినికిడి,**



రాష్ట్రంలో జూనియర్ డాక్టర్లు తమ సమ్మెను విరమించారు. ప్రభుత్వంతో వారు జరిపిన చర్చలు సఫలం అయిన నేపథ్యంలో సోమవారం నుంచి తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నామని జూడాలు ప్రకటించారు. తమ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని లేదంటే జూన్ 30 నుంచి ధర్నాకు దిగుతామని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి ఇటీవల సమ్మె నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ జూడాలను ఆదివారం చర్చలకు ఆహ్వానించారు. చర్చలకు ముందే ప్రభుత్వం మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. అలాగే కాలేజీల్లో, అనుబంధ ఆసుపత్రుల్లో మౌలిక సదూపాయాలు పెంచుతామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వంతో తమ చర్చలు సఫలం అయ్యాయని జూడాలు పేర్కొన్నారు. మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో జూడాలు మంత్రి దామోదర రాజనరసింహకు కృతజ్ఞతలు తెలిపారు.

## యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసు.. పూర్ణచందర్‌కు రిమాండ్



**జూన్ 29 ప్రజావినికిడి,**
టివి న్యూస్ రీడర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో అరెస్టైన పూర్ణ చందర్ నాయక్‌కు కోర్టు ఆదివారం 14 రోజుల రిమాండ్ విధించింది. ఓ న్యూస్ ఛానల్‌లో న్యూ రీడర్, యాంకర్‌గా పనిచేస్తున్న స్వేచ్ఛ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. కొన్నేళ్ల నుంచి స్వేచ్ఛ, పూర్ణచందర్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. ఈ క్రమంలోనే గత కొంత కాలం నుంచి తనను వివాహం చేసుకోవాలని స్వేచ్ఛ కోరుతున్నా పూర్ణచందర్ దాటవేస్తు వస్తున్నాడు. ఇటీవల కాలంలో స్వేచ్ఛ గట్టిగా నిలదీయడంతో వివాహం చేసుకునేందుకు పూర్ణచందర్ నిరాకరించాడు. దీంతో మనస్థపం చెందిన స్వేచ్ఛ సూసైడ్ నోట్ రాసి, పూర్ణ చందర్‌తో తను ఉండడలేనని తల్లిదండ్రులకు చెప్పింది.
తర్వాత ఉరివేసుకుని ఆత్మహ్యాత చేసుకుంది. స్వేచ్ఛ తల్లిదండ్రులు పూర్ణ చందర్ వల్లే తమ కూతురు ఆత్మహత్య చేసుకుందని చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు స్వేచ్ఛ కూతురు కూడా తన పట్ల పూర్ణచందర్ అసభ్యంగా ప్రవర్తించాడని చిక్కడ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందితుడిపై పోక్సో యాక్ట్, బిఎన్ఎస్ యాక్ట్ 69,108 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే పూర్ణచందర్ రావు పోలీసుల ఎదుట లొంగిపోవడంతో కోర్టులో హాజరుపర్చారు. నిందితుడికి రిమాండ్ విధించడంతో చెంచల్‌గూడ జైలుకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చిక్కడపల్లి ఎసిపి రమేష్ కుమార్

# మార్స్‌పై నీటి జాడలు!



ఈ అనంత విశ్వంలో ఎన్నో రహస్యాలున్నాయి. భూమిని పోలిన గ్రహాలతో పాటు శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతున్నారు. ఈ క్రమంలో ఎన్నో మిస్టరీలను ఛేదించారు. మార్స్‌పై సైతం శాస్త్రవేత్తలో పరిశోధనలు చేపడుతున్న విషయం తెలిసిందే. మార్స్‌పై జీవం ఉన్నదా? అనే కోణంలో పరిశోధనలు సాగుతుండగా.. ఈ దిశగా కీలక పురోగతి చోటు చేసుకున్నది. నాసా క్యూరియాసిటీ రోవర్ తాజాగా మార్స్‌పై ఓ రహస్య ప్రాంతంలో తవ్వకాలు చేపట్టింది. ఈ ప్రాంతంలో అక్కడ భూగర్భంలో నీరు చాలాకాలం పాటు క్రియాశీలంగా ఉన్నట్లు ఆధారాలు లభించాయి. ఇది మార్స్ వాతావరణ చరిత్రను తిరగరాసే అవకాశం ఉన్నది.

నాసాకు చెందిన క్యూరియాసిటీ రోవర్ ప్రస్తుతం మౌంట్ షార్ప్ భాగంలోని బాక్స్‌వర్క్ ప్రాంతాన్ని పరిశీలిస్తోంది. ఇది మార్స్ ఉపరితలంపై 12 మైళ్ల పొడవున విస్తరించి ఉంది. ఇప్పటి వరకు ఇది కేవలం ఉపగ్రహాల ద్వారా మాత్రమే గమనించిన ఈ ప్రాంతానికి తొలిసారిగా రోవర్ చేరుకుంది. ఇక్కడి రాళ్లలో రాళ్లలో మెగ్నీషియం సల్ఫేట్, కాల్షియం సల్ఫేట్ వంటి ఉప్పు ఖనిజాలు అధికంగా ఉన్నట్లు గుర్తించింది. ఇవి సాధారణంగా నీరు ఆవిరైపోయిన తర్వాతే ఏర్పడుతాయి. దాంతో అక్కడ గతంలో నీరు ఉందని.. ఆ తర్వాత వాతావరణంలోని మార్పులతో ఎండిపోయి ఎడారిని తలపిస్తున్నట్లుగా సూచిస్తున్నది. కేవలం మట్టి, ఖనిజాలే కాకుండా రాళ్లలో మినరల్ వీన్స్‌ని సైతం గుర్తించారు. నీరు చాలా కాలం పాటు భూగర్భంగా ప్రవహించి ఉండే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఇది నిజమైతే, మార్స్‌పై జీవనానికి అనువైన వాతావరణం భావించిన దానికంటే ఎక్కువ కాలం పాటు కొనసాగినట్లుగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రోవర్ రాళ్లను తవ్వి నమూనాలను సేకరిస్తోంది.

వాటిని విశ్లేషించగా మార్స్ జలరాశులకు సంబంధించిన చరిత్ర, గ్రహ నిర్మాణ పరిణామాలపై కీలక సమాచారం లభించే అవకాశం ఉంది. మార్స్‌తో పాటు ఇతర గ్రహాలు, పలు గ్రహాల ఉపగ్రహాల్లోనూ నీటి ఉనికిని గుర్తించారు. భూమి ఉపగ్రహమైన చంద్రుడి ఉపరితలంపై 2009లో భారత్ చేపట్టిన చంద్రయాన్-1 మిషన్ ద్వారా దక్షిణ ధ్రువ ప్రాంతంలో నీటి జాడలను గుర్తించారు. అలాగే, జూపిటర్ ఉపగ్రహమైన యూరోపాలోనూ మంచుతో కప్పిన ఉపరితలంలోని లోతుల్లో భారీ జలరాశులు ఉన్నట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. బృహస్పతి ఉపగ్రహమైన గానిమీడ్ భూగర్భంలో సముద్రం ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. శని ఉపగ్రమైన ఎన్సెలడస్ ఉపరితలంలో నీరు మంచురూపంలో ఉందని అంచనా. టైటాన్‌లో మీథేన్, ఇథేన్ నిండిన ఉపగ్రహం.. ఉపరితంలో నీటి సముద్రం ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.

# తెలంగాణను మెచ్చుకున్న ప్రధాని మోదీ..ఎందుకంటే..



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రతీనెలా నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో ఈరోజు (జూన్ 29) పలు అంశాలను ప్రస్తావించారు. భారతదేశాన్ని ట్రకోమా(కంటి వ్యాధి) నుండి విముక్తి పొందిన దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని ప్రధాని పేర్కొన్నారు. ఇది దేశంలోని ఆరోగ్య కార్యకర్తలు సాధించిన విజయమని, 'జల్ జీవన్' మిషన్ దీనికి దోహదపడిందని ప్రధాని వివరించారు. జూన్ 21న ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారని, ముఖ్యంగా తెలంగాణలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో మూడువేల మంది దివ్యాంగులు పాల్గొనడం విశేషమన్నారు. యోగా ఎంత శక్తివంతమైన సాధనంగా ఉంటుందో వారు చూపించారన్నారు. ఢిల్లీ ప్రజలు నది ఒడ్డున యోగా చేశారని, ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ వద్ద కూడా యోగా కార్యక్రమాలు జరిగాయన్నారు. న్యూయార్క్, లండన్, టోక్యో, పారిస్ తదితర ప్రాంతాల్లో యోగా వేడుకలు జరిగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కైలాశ్-మానసరోవర్ యాత్ర చాలా కాలం తర్వాత తిరిగి ప్రారంభమైందని, జూలై మూడు నుండి అమర్‌నాథ్ యాత్ర కూడా ప్రారంభం కానున్నదన్నారు. మరోవైపు మన దేశం ఆరోగ్య రంగంలోనూ విజయం సాధించిందని, భారత్ ట్రాకోమా రహిత దేశంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందన్నారు. భారతదేశంలోని 64 శాతం జనాభాకు సామాజిక భద్రత అందుబాటులో ఉందంటూ అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ) ఒక నివేదికను విడుదల చేసిందన్నారు. దేశంలో దాదాపు 95 కోట్ల మంది సామాజిక భద్రతా పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నాటి అత్యవసర పరిస్థితి చీకటి రోజులను కూడా గుర్తుచేసుకున్నారు. ఆనాటి సమయంలో భావ ప్రకటనా స్వేచ్ఛను రద్దు చేశారన్నారు. అయితే చివరకు వివిధ పోరాటాలతో ప్రజలు గెలిచారని, ఫలితంగా అత్యవసర పరిస్థితిని ఎత్తివేశారన్నారు. ఆ సమయంలో ధైర్యంగా ముందుకొచ్చి పోరాడిన వారిని మనం గుర్తుంచుకోవాలన్నారు. కాగా మేఘాలయకు చెందిన ఎరి సిల్క్ ఇటీవలే జీఐ ట్యాగ్‌ను పొందిందని, ఎరి సిల్క్‌ను 'అహింసా సిల్క్' అని కూడా పిలుస్తారన్నారు. చివరిగా ప్రధాని మోదీ భారత అంతరిక్ష మిషన్ గురించి కూడా మాట్లాడారు. వ్యోమగామి శుభాన్షు శుక్లాను అభినందించారు.

# ఇజ్రాయెల్‌పై అనుమానం.. బదులిచ్చేందుకు సిద్ధం



**టెహ్రాన్:** కాల్పుల విరమణ ఒప్పందం పాటించడంలో ఇజ్రాయెల్‌నిబద్ధతపై పలు అనుమానాలు ఉన్నట్లు ఇరాన్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ అబ్దుల్ రహీం మౌసావి తెలిపారు. ఒకవేళ శత్రుదేశం ఒప్పందాన్ని ఉల్లంఘించి మరోసారి దాడులు చేసినా.. బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. సౌదీ అరేబియా రక్షణశాఖ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్‌తో ఆదివారం జరిగిన భేటీ సందర్భంగా మౌసావి ఈ వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణ షరతులకు ఇజ్రాయెల్ కట్టుబడి ఉంటుందా? లేదా? అన్నదానిపై మాకు చాలా సందేహాలున్నాయి. అందుకే మేం అప్రమత్తంగా ఉన్నాం. ఒకవేళ శత్రుదేశం మరోసారి దాడులు చేస్తే.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించం. కచ్చితంగా బదులిస్తాం" అని మౌసావి అన్నారు. ఇరాన్ ఇప్పటి వరకు యుద్ధం ప్రారంభించలేదని, కేవలం ఇజ్రాయెల్ దాడులకు పూర్తి స్థాయిలో ప్రతిస్పందించిందని తెలిపారు. ఈ మేరకు ఇరాన్ అధికారిక మీడియా సంస్థ తస్నీమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన 6 రోజుల తర్వాత ఇరాన్ టాప్ మిలిటరీ కమాండర్ ఈ విధంగా స్పందించడం గమనార్హం. ఇరాన్‌లోని అణుస్థావరాలే లక్ష్యంగా జూన్ 13 నుంచి ఇజ్రాయెల్ గగనతల దాడులకు దిగిన సంగతి తెలిసిందే. అక్కడికి 12 రోజుల తర్వాత అమెరికా మధ్యవర్తిత్వంతో ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ, రెండు దేశాలూ గుంభనంగా వ్యవహరిస్తున్నాయి. శత్రుదేశం కదలికలపై దృష్టి పెట్టాయి. ప్రతిదాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

# బీహార్‌లో ప్లాన్ మార్చిన ఎంఐఎం ఒవైసీ..

# బీజేపీ ఓటమే టార్గెట్‌గా..



**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మరోసారి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తుండగా.. ప్రతిపక్ష కూటమి ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎంఐఎం అధినేత ఒవైసీ, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే కూటమి ఓడించడమే తమ ముందున్న లక్ష్యమని ఒవైసీ చెప్పుకొచ్చారు. ఎంపీ, ఎంఐఎం అధినేత ఒవైసీ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాకుండా నిరోధించేందుకు ప్రతిపక్ష మహాఘటబంధన్‌తో ఎంఐఎం కలిసి పనిచేయాలని నిర్ణయించింది. మహాఘటబంధన్ నాయకులతో సంప్రదింపులు జరిగాయి. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. మా పార్టీ బీహార్ చీఫ్ అఖ్తరుల్ ఇమాన్, కాంగ్రెస్, ఆర్జేడీ, ఇతరులతో కూడిన మహాఘటబంధన్ నాయకులను సంప్రదించారు. బీహార్‌లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలని మేం కోరుకోవడం లేదు. ఇప్పుడు బీహార్‌లో ఎన్డీఏ తిరిగి అధికారంలోకి రావాలా? వద్దా? అనేది ఈ రాజకీయ పార్టీలపైనే ఆధారపడి ఉంది. బీహార్‌లోని సీమాంచల్ ప్రాంతంలో ఎంఐఎం బలమైన ఉనికిని కలిగి ఉంది. గత ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్యేలు గెలిచారు. తర్వాత వారిలో నలుగురు ఆర్జేడీలో చేరడంతో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. మా పార్టీ సీమాంచల్ నుంచే కాకుండా బయట కూడా అభ్యర్థులను నిలబెడుతుంది. ఒకవేళ వారు (మహాఘట్ బంధన్) తమతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా లేకుంటే.. ప్రతీ స్థానంలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓటర్ల జాబితాపై ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితాలో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్"ను వ్యతిరేకిస్తూ ఒవైసీ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఒవైసీ..'ఇది చట్టబద్ధంగా ప్రశ్నార్థకమైన చర్య. ఇది రాబోయే ఎన్నికలలో నిజమైన ఓటర్లకు స్వరం లేకుండా చేస్తుంది. ఓటరు జాబితాలో నమోదు కావడానికి, ప్రతి పౌరుడు ఇప్పుడు వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో నిరూపించే పత్రాలను మాత్రమే కాకుండా, వారి తల్లిదండ్రులు ఎప్పుడు, ఎక్కడ జన్మించారో కూడా చూపించాల్సి ఉంటుంది. దీంతో, ఓటర్లకు తీవ్రమైన నష్టం జరిగే అవకాశం ఉంది. ఇది వారి రాజ్యాంగ హక్కులను కాలరాస్తుంది' అని తెలిపారు.

## రెండు మూడు నెలల్లో శివకుమార్ సీఎం



**బెంగళూరు:** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో మార్పులు జరుగనున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే తెలిపారు. రెండు మూడు నెలల్లో డీకే శివకుమార్ సీఎం అవుతారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం రామనగరంలో మీడియతో మాట్లాడారు. ఈ ఏడాది చివర్లో కర్ణాటక ప్రభుత్వంలో నాయకత్వం మార్పు గురించి వస్తున్న ఊహాగానాలపై ఆయన స్పందించారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రెండు, మూడు నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇక్కడి పరిస్థితి గురించి తెలుసని, ఆయనకు అవకాశం ఇవ్వడానికి సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. కాగా, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా అయిన డీకే శివకుమార్ శ్రమ, కార్యాచరణ, వ్యూహాలు కారణమన్నది అందరికీ తెలుసని ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ గుర్తు చేశారు. శివకుమార్ సీఎం అవుతారా అని అడిగిన ప్రశ్నకు ఆయన సూటిగా సమాధానమిచ్చారు. 'అవును, నేను చెబుతున్నా. విప్లవాత్మక రాజకీయ పరిణామాల కోసం కొంతమంది నాయకులు సూచిస్తున్న తేదీ సెప్టెంబర్ తర్వాత జరుగుతుంది. వారు మాట్లాడుతున్నది ఇదే. రెండు మూడు నెలల్లో నిర్ణయం తీసుకుంటారు. డొంక తిరుగుడు కాకుండా నేను నేరుగా చెబుతున్నా' అని అన్నారు.

## హలో.. లంచం త్వరగా ఇచ్చేయాలి



**దొడ్డబళ్లాపురం(కర్ణాటక):** స్టాఫ్ నర్స్ కాంట్రాక్ట్ రెన్యూవల్ చేయడానికి లంచం డిమాండ్ చేసిన డాక్టర్ ఆడియో ఒకటి వైరల్‌గా మారిన ఘటన చిత్రదుర్గ జిల్లా హిరియూరు తాలూకా జవగొండనహళ్లిలో వెలుగు చూసింది. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండేళ్లుగా పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ రెన్యూవల్ కోసం అక్కడి వైద్యుడు డాక్టర్ క్రిష్ణను కోరగా రూ.5వేలు లంచం అడిగాడు. డబ్బు ఇవ్వకపోతే రేటు రూ.10వేలు అవుతుందని, ఇంకా లేట్ చేస్తే రూ.15వేలు అవుతుందని, ఎవరికి చెపుకున్నా తాను సంతకం పెట్టబోనని నర్స్‌ను హెచ్చరించాడు. ఈమేరకు ఆడియో లీక్ అయ్యి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది.

## 'ఉచిత ల్యాప్‌టాప్' పేరిట కొత్త మోసం.. జాగ్రత్త



**ఇంటర్నెట్ డెస్క్:** అమాయకులే లక్ష్యంగా సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. ప్రజలకు ఆశల్ని కల్పించేలా సైబర్ మాయా వలను విసిరి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేసేందుకు కొత్త పన్నాగాలు రచిస్తున్నారు. తాజాగా దేశంలో విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ల్యాప్‌టాప్‌లను అందిస్తున్నట్లు పేర్కొంటూ వాట్సప్‌లో వారు మెసేజ్‌లు పంపడంపై కేంద్రం అప్రమత్తమైంది. ప్రభుత్వం ఎలాంటి ఉచిత ల్యాప్‌టాప్‌లూ ఇవ్వడంలేదని స్పష్టం చేస్తూ పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ విభాగం 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. "కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లను అందించడం ద్వారా విద్యలో డిజిటలైజేషన్‌ను ప్రోత్సహిస్తోంది. అందువల్ల మీరు కేంద్ర ప్రభుత్వ ఉచిత ల్యాప్‌టాప్ పథకం కింద ఉచిత ల్యాప్‌టాప్ పొందాలనుకుంటే.. అధికారిక సైట్‌ను సందర్శించి మీ అర్హతను చెక్ చేసుకోచ్చు" అని పేర్కొంటూ సైబర్ కేటుగాళ్లు పంపిన మెసేజ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం కోరింది. ఈ సందేశం నకిలీది, పూర్తిగా మోసపూరితమైనదని ప్రకటించింది. ఇలాంటి అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయొద్దని కోరింది. ఎప్పుడైనా అధికారిక వర్గాల ద్వారా సమాచారాన్ని వెరిఫై చేసుకోవాలని కేంద్రం సూచించింది.

## 90 డిగ్రీల వంతెన.. ఏడుగురు ఇంజినీర్ల సస్పెన్షన్



**ఇంటర్నెట్ డెస్క్:** మధ్యప్రదేశ్‌లో ఇటీవల నిర్మించిన ఓ రైల్వే వంతెన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఆ వంతెన 90 డిగ్రీల మలుపుతో నిర్మించడమే అందుకు కారణం. దీనికి సంబంధించి మీడియాలో అనేక కథనాలు రావడంతోపాటు సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరిగింది. ఇలాంటి డిజైన్‌లను రూపొందించడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం తాజాగా ఏడుగురు ఇంజినీర్లపై సస్పెన్షన్ వేటు విధించింది. మరో విశ్రాంత చీఫ్ ఇంజినీర్‌పై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. "ఐష్‌బాగ్‌లో ఆర్‌వోబీ నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యంపై దర్యాప్తునకు ఆదేశించా. నివేదిక ఆధారంగా ఎనిమిది మంది పీడబ్ల్యూడీ ఇంజినీర్లపై చర్యలు తీసుకున్నా. ఇందులో ఏడుగురు ఇంజినీర్లపై తక్షణమే సస్పెన్షన్ విధించా. నిర్మాణ ఏజెన్సీ, డిజైన్ రూపొందించిన కన్సల్టెంట్‌లను బ్లాక్‌లిస్టులో చేర్చాం. ఆర్వోబీ పునరుద్ధరణ కోసం ఓ కమిటీని ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వెల్లడించారు. రాజధాని భోపాల్‌లో ఐష్‌బాగ్ వద్ద రూ.18 కోట్లతో ఇటీవల కొత్తగా ఓ రైల్వే వంతెన నిర్మించారు. అయితే, అది 90 డిగ్రీల మలుపు కలిగి ఉండటం తీవ్ర విమర్శలకు దారితీసింది. నిర్మాణ సంస్థ మాత్రం ఆ డిజైన్‌ను సమర్థించుకుంది. సమీపంలో మెట్రో రైల్ స్టేషన్, భూమి కొరత దృష్ట్యా ఇలా నిర్మించడం తప్పితే మరో మార్గం లేదని వివరణ ఇచ్చింది. కొంచెం అదనపు భూమి అందుబాటులో ఉంటే ఆ మార్గం సవ్యంగానే ఉండేదని చెప్పింది. అయినప్పటికీ తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

# ఘనంగా 'దిల్ రాజు డ్రీమ్స్'

## వెబ్ సైట్ లాంచింగ్... కొన్ని హెచ్చరికలు చేసిన దిల్ రాజు




లక్ష్యంతో ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఓ సరికొత్త వేదికకు శ్రీకారం చుట్టారు. 'దిల్ రాజు డ్రీమ్స్' పేరుతో ఓ ప్రత్యేక సంస్థను ఆయన ప్రారంభించారు. నేడు దిల్ రాజు డ్రీమ్స్ వెబ్ సైట్ లాంచింగ్ కార్యక్రమం హైదరాబాదులోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా జరిగింది. నటులు విజయ్ దేవరకొండ, సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై ఈ సంస్థ వెబ్ సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ, సినిమా రంగంలోకి అడుగుపెట్టాలనుకునే యువతకు అవకాశం కల్పించడంతో పాటు, వారికి వాస్తవ పరిస్థితులపై అవగాహన కల్పించడం కూడా ఈ వేదిక ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు.

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ భారీ చిత్రాలకు, దిల్ రాజు ప్రొడక్షన్స్ కొత్త దర్శకులతో కూడిన చిత్రాలకు పరిమితం కావడంతో, కొత్త టాలెంట్ కోసం పూర్తిస్థాయిలో ఒక ప్రత్యేక వేదిక అవసరమని భావించే 'దిల్ రాజు డ్రీమ్స్' ఆలోచన పుట్టిందని ఆయన వివరించారు. "దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణులతో పాటు నిర్మాతలు కావాలనుకునే వారికి కూడా సరైన మార్గనిర్దేశం చేయాలన్నదే మా సంకల్పం. చాలామందికి సినిమాపై ప్యాషన్ ఉంటుంది కానీ, ఎలా ముందుకు వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడతారు. డబ్బులు నష్టపోతారు. అలాంటి వారందరికీ ఈ ప్లాట్‌ఫామ్ ఒక సరైన మార్గాన్ని చూపిస్తుంది" అని దిల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా సినీ ఆశావహులకు దిల్ రాజు కొన్ని కఠినమైన వాస్తవాలను గుర్తుచేశారు. "సినిమా రంగంలోకి రావాలనుకోవడం గొప్ప విషయమే, కానీ ఇక్కడ విజయం సాధించడం అంత సులభం కాదు. 100 మంది ప్రయత్నిస్తే, ఐదుగురికి అవకాశం వస్తుంది. అందులో ఒక్కరు మాత్రమే విజయం సాధిస్తారు. అంటే సక్సెస్ రేటు కేవలం 1 శాతమే. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి," అని ఆయన హెచ్చరించారు. సినిమా పిచ్చితో చేస్తున్న ఉద్యోగాలు, వ్యాపారాలు వదిలేయవద్దని ఆయన గట్టిగా సూచించారు. "నేను, శిరీష్, లక్ష్మణ్ సినిమా రంగంలోకి వచ్చినప్పుడు మా వ్యాపారాలను వదులుకోలేదు. ఇక్కడ విఫలమైతే తిరిగి వెనక్కి వెళ్లాలనే ఆలోచనతోనే ఉన్నాం. పరిశ్రమలో నిలదొక్కుకున్నాకే పూర్తిగా దీనిపై దృష్టి పెట్టాం. మీ కుటుంబాలు మీ వల్ల ఇబ్బంది పడకూడదు. ఎప్పుడైతే మీరు ఇక్కడ విజయం సాధిస్తారో, అప్పుడు 24 గంటలూ సినిమా గురించే ఆలోచించాలి," అని తన అనుభవాన్ని పంచుకున్నారు.

పరిశ్రమలో ఎదురయ్యే మోసాల గురించి కూడా దిల్ రాజు మాట్లాడారు. తన కెరీర్ ఆరంభంలో జరిగిన ఓ సంఘటనను ఆయన గుర్తుచేసుకున్నారు. "1996లో మేము ఒక సినిమా నైజాం హక్కులు కొన్నాం. ఆ సినిమా ఓపెనింగ్‌కు వెళ్తే, మమ్మల్ని చూసి మీరు బాగున్నారు, నటిస్తారా అని అడిగారు. మాకు ఏమీ అర్థం కాలేదు. మధ్యాహ్నం తర్వాత మేకప్ వేసి, సాయంత్రం ఒక షాట్ తీశారు. అప్పుడు మాకు అసలు విషయం అర్థమైంది. వాళ్లు మమ్మల్ని వాడుకోవాలని చూస్తున్నారని గ్రహించి, మరుసటి రోజే అక్కడి నుంచి బయటకు వచ్చేశాం. ఆ రోజు మేము ఆ నిర్ణయం తీసుకోకపోయుంటే, అక్కడే ఆగిపోయేవాళ్ళం. ఇలాంటి మోసాలు ఇక్కడ చాలా ఉంటాయి, కాబట్టి జాగ్రత్తగా ఉండాలి," అని ఆయన వివరించారు.'దిల్ రాజు డ్రీమ్స్' ద్వారా వచ్చే అప్లికేషన్లను ఒక ప్రత్యేక బృందం పరిశీలించిన తర్వాతే తమ వద్దకు వస్తాయని, ప్రతిభ ఉన్నవారిని తప్పకుండా ప్రోత్సహిస్తామని దిల్ రాజు భరోసా ఇచ్చారు. రిజెక్ట్ అయిన వారు నిరాశ పడకుండా, తమలోని ప్రతిభకు మరింత పదును పెట్టుకోవాలని సూచించారు.

# ఆ సినిమాతో మొదలు కానున్న రవితేజ మల్టీ ప్లెక్స్.. ఫ్యాన్స్ వెయిటింగ్




స్టార్ హీరోలు మల్టీప్లెక్స్ బిజినెస్‌లలోకి వస్తుండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏషియన్ సునీల్ టాలీవుడ్ హీరోలందరితోనూ మల్టీ ప్లెక్సులను కట్టించేస్తున్న నేపథ్యంలో ఆ థియేటర్స్‌కి గిరాకి బాగానే ఉంటుంది. ఏఎంబీతో ఏషియన్ -మహేష్ బాబు ప్రయాణం మొదలైంది. ఆ తరువాత బన్నీతో కలిసి ట్రిబుల్ ఏ థియేటర్ ఏర్పాటు చేశారు. ఈ థియేటర్‌లో కూడా సందడి బాగానే ఉంటుంది. ఇప్పుడు వెంకీమామ, రవితేజలు కూడా మల్టీప్లెక్సులను కట్టించేసుకుంటున్నారు. ఇక విజయ్ దేవరకొండతో ఏవీడీ సినిమాస్ ను నిర్మించగా, దీనికి ప్రేక్షకులు బాగానే వస్తున్నారు. అయితే కొన్ని నెలల క్రితం మాస్ మహారాజా రవితేజతో కలిసి ఏసియన్ సంస్థ ఓ మల్టీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రకటించింది. హైదరాబాద్ శివారు వనస్థలిపురం ప్రాంతంలో ఈ మల్టీప్లెక్స్ నిర్మాణం పూర్తి స్థాయిలో ముగింపు దశకు చేరుకుంది. ఇంటీరియర్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, జూలైలో ఈ మల్టీప్లెక్స్‌ను గ్రాండ్‌గా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ ప్రారంభోత్సవాన్ని పవన్ కళ్యాణ్ నటించిన హరి హర వీరమల్లుతో ప్రారంభించాలని అనుకుంటున్నారట.. ఈ చిత్రం జూలై 24న విడుదల కానుంది. అదే రోజున రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావలసి ఉంది. ఈ మల్టీప్లెక్స్‌ను అత్యాధునిక సాంకేతికతతో రూపొందించారు. 57 అడుగుల వెడల్పుతో భారీ స్క్రీన్, డాల్బీ అట్మాస్ సౌండ్ సిస్టమ్, సినిమా ప్రేమికులకు కొత్త అనుభూతిని అందించే విధంగా సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.ఇప్పటికే టెస్టింగ్ ప్రక్రియ పలు దఫాలు పూర్తయినట్టు తెలుస్తుంది. త్వరలో టాలీవుడ్ ప్రముఖులతో గ్రాండ్ ఓపెనింగ్ నిర్వహించబోతున్నట్లు టాక్ నడుస్తుంది.. ఇటీవల మల్టీప్లెక్స్‌లకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, రవితేజ మల్టీప్లెక్స్‌కు కూడా ప్రేక్షకాదరణ బాగానే ఉంటుందని భావిస్తున్నారు. మొత్తానికి జూలైలో రవితేజ మల్టీప్లెక్స్ ప్రారంభం, హరి హర వీరమల్లు విడుదల.. ఈ రెండూ కలిపి టాలీవుడ్ ప్రేక్షకులకు ఓ స్పెషల్ ఫీస్ట్‌గా మారనుంది.

# ఓటీటీలో దూసుకెళ్తున్న తెలుగు క్రైమ్ డ్రామా!




చిన్న సినిమాలో ఓటీటీలో దూసుకెళ్తున్నాయి. థియేటర్స్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయినా.. ఓటీటీలో మాత్ర సూపర్ హిట్‌గా నిలుస్తున్నాయి. ఆ లిస్ట్‌లోకి ఇప్పుడు 23 మూవీ కూడా చేరింది. మల్లేశం'ఫేం రాజ్ రాచకొండ దర్శకత్వం వహించిన ఈ క్రైమ్ డ్రామా మే 16న థియేటర్స్‌లో విడుదలై ఆశించిన స్థాయిలో విజయం సాధించలేదు. ఇక రీసెంట్‌గా ఓటీటీలో విడుదలై మంచి వ్యూస్‌తో దూసుకెళ్తోంది. ఒకేసారి మూడు ఓటీటీల్లో ఈ చిత్రం ప్రీమియర్ అవుతోంది. అమెజాన్ ప్రైమ్‌తో పాటు ఆహా, ఈటీవీ విన్‌లోనూ ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం ట్రెండింగ్‌లో ఉంది. అలాగే ఆహాలో ట్రెండింగ్ అవుతున్న టాప్ 10 సినిమాలో టాప్ 2 ప్లేస్‌లో ఈ చిత్రం ఉంది. 23 విషయానికొస్తే..1991లో చిలకలూరిపేటలో జరిగిన బస్సు దహనం సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. సాగర్(తేజ) ఓ పల్లెటూరిలో ఉంటాడు. లోన్ తీసుకుని ఇడ్లీ బండి పెట్టుకోవాలనేది కోరిక. కానీ అప్పు దొరకదు. పొగాకు కూలీ సుశీల(తన్మయి)ని ప్రేమిస్తుంటాడు. పెళ్లి కాకుండానే ఈమెకు ప్రెగ్నెన్సీ వస్తుంది. ఆమెని పెళ్లి చేసుకుని ప్రశాంతంగా జీవించాలంటే డబ్బు కావాలి. దీంతో తన ఫ్రెండ్ దాస్‌తో కలిసి బస్సు దోపిడీ చేయాలని అనుకుంటాడు. కానీ అది అమలు చేసే క్రమంలో ప్రయాణికులు తిరగబడతారు. అనుకోకుండా నిప్పంటుకుని 23 మంది సజీవ దహనం అయిపోతారు. తర్వాత ఏమైంది? కోర్టు ఏం తీర్పు ఇచ్చిందనేదే మిగతా స్టోరీ.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జోరు.. అన్నపూర్ణ స్టూడియోస్‌లో పవన్ కళ్యాణ్!

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' గబ్బర్‌సింగ్ తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా రానుంటడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలకు విరామం ఇచ్చి సినిమాలను కంప్లీట్ చేస్తున్నాడు. ఇప్పటికే హరిహర వీరమల్లు, ఓజీ సినిమా షూటింగ్‌లను కంప్లీట్ చేసిన పవన్ ప్రస్తుతం ఉస్తాద్ భగత్ సింగ్‌ని కూడా పూర్తి చేస్తున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌కి సంబంధించి ప్రస్తుతం ఒక అప్‌డేట్ వైరలవుతుంది. ప్రస్తుతం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నట్లు సమాచారం. పలు కీలక సన్నివేశాలను పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్నాడు హరీశ్ శంకర్. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన యువ నటి శ్రీలీల సందడి చేయనుంది. ఈ సినిమాకు దర్శకుడు దశరథ్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. సాక్షి వైద్య, అశుతోష్ రానా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్ ఈ భారీ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.



# ఫ్యాన్స్‌కు రష్మిక అదిరిపోయే ఆఫర్.. ఆ ఒక్కపని చేస్తే లుస్తానంటూ పోస్ట్



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక.ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రేత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనను కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెబుతుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613